

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 22-01-2026 పేజీలు : 23

# భారత్-న్యూజిలాండ్ టీ 20కు
# విశాఖ సన్నద్ధం

- జనవరి 28న విశాఖలో అంతర్జాతీయ టీ20 హోరాహోరీ
- ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష
- జనవరి 23 నుంచి డిస్ట్రిక్ట్ బై జొమాటో' యాప్‌లో టికెట్లు




2వ పేజీలో

# సింహాచలంలో
## రథసప్తమి మహోత్సవం



2 లో

- జనవరి 25న ఘనంగా నిర్వహణ
- భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు
- ముందస్తుగా బందోబస్తు ప్రణాళిక

# జైలు అధికారులకు
## శిక్షణ తరగతులు..

- ప్రారంభించిన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ




3వ పేజీలో

# మహా
# దారుణం..!

- నిర్లక్ష్యానికి గురవుతున్న చారిత్రాత్మక కట్టడాలు
- ఉత్సవాల పై శ్రద్ధ - సంరక్షణపై నిర్లక్ష్యం
- శిథిలావస్థలో విశాఖ లైట్ హౌస్
- మరమ్మత్తులు చేయకుండా రంగులేసి వదిలేసిన వైనం
- ప్రభుత్వ నిర్లక్ష్యం పై విమర్శలు



7వ పేజీలో

# మద్యం మత్తులో
## ఆకతాయిల అరాచకం..!!



6వ పేజీలో

- నడిరోడ్డుపై యువకులు బరితెగింపు
- నిత్యం మద్యం దుకాణాల వద్ద దారుణాలు
- మూకుమ్మడిగా కళాసిపై దాడి..
- గాజువాక పోలీసుల తీరు పై విమర్శలు
- ప్రజాభద్రతపై ప్రశ్నార్థకంగా పోలీసు యంత్రాంగం
- సీపీ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి

## మహిళా లైంగిక వేధింపులు నివారణపై అవగాహన



**ఆనందపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్?స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శొంఠ్యాం లో మహిళా సాధికారత మరియు ఫిర్యాదు పరిష్కార కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ విశాఖపట్నం, నుంచి డా. నందిని సి.పి. ప్రొఫెసర్ ఆఫ్ లా విచ్చేసి మహిళల హక్కులు, చట్టపరమైన రక్షణలు, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ, మహిళా సాధికారత వంటి అంశాలపై విలువైన సమాచారం అందించారు. దీనిలో భాగం గా విద్యార్థినులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం మరియు చట్టాన్ని సమర్థంగా ఉపయోగించుకోవడం ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భం గా కళాశాలప్రిన్సిపాల్, ఎస్. శంభు ప్రసాద్ మాట్లాడుతూ కమిటీ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు.

## భీమిలి బీచ్ రోడ్ లో ఏపీ టూరిజండబల్ డెక్కర్ బస్సులను పర్యవేక్షించిన టూరిజం చైర్మన్ బాలాజీ



**సాగర్ నగర్, జనవరి 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో ఉన్న భీమిలి బీచ్ రోడ్ లో ఇస్కాన్ పక్కన ఉన్న డబల్ డెక్కర్ టూరిజం బస్సులను చైర్మన్.బీ.బాలాజీవిశాఖ ఉత్సవాలు భాగంగాబుధవారం పర్యవేక్షించారు. అనంతరం ఆయన టూరు నుంచి బస్సులను పరిశీలించారు. బస్సు నుంచి వచ్చే ఆదాయం తక్కువ కరెంట్ బిల్లులుఎక్కువగా వస్తున్నాయని అవి తగ్గించేలా చూడాలనిఆయన అన్నారు అనంతరం ఆ స్థలం చుట్టూపరిశుభ్రంగా ఉంచాలని మరియు బస్సులను ఒక ఆర్డర్ ప్రకారం గా నిలుపుదల చేయాలని ఆయన సూచించారు.అనంతరం .విశాఖ టూరిజండివిజనల్.మేనేజర్ జగదీష్ నీకొన్ని విషయాలనుఅడిగి తెలుసుకున్నారు అనంతరంరాబోయే రోజుల్లో టూరిజం తాకిడి ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు మనం ఎప్పటికప్పుడు పర్యాటకులకు సానుకూలంగా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ సూపర్వైజర్.కోటి.తదితర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎల్ వి ప్రసాద్ లో లేజర్ దృష్టి పై అవగాహన

### - నేత్ర వైద్య నిపుణులు నికితా దాస్



**ఆరిలోవ, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలలో పటిష్టమైన నెట్ వర్క్ కలిగిన పేరొందిన నేత్ర వైద్యశాలలో లేజర్ దృష్టి సవరించుట గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ లేజర్ శస్త్రచికిత్స ఎలాటి నొప్పి బాధను కలిగించదు. చాలామంది రోగులు ఈ చికిత్స సమయంలో నొప్పి కంటే ఒత్తిడికి ఎక్కువగా గురవుతారు. అయితే అందరి కళ్ళు లేజర్ చికిత్సకు అనుకూలం కావు. ఈ ప్రక్రియకు ముందు నేత్ర వైద్యుడు కార్నియల్ స్థితితోపాటు కంటి ఆరోగ్యం యొక్క పలు అంశాలను పరిశీలించవలసిన ఆవశ్యకత ఉంటుంది. ఈ లేజర్ చికిత్స విధానంలో లాసిక్ ఒకటి ఇది సురక్షితం పైగా దృష్టి సాధనకు సత్వర ఫలితాలు ఇస్తుంది. ఈ సందర్భంగా విశాఖపట్నం, జిఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్? లోని ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య శాల కన్సల్టెంట్ నేత్రవైద్యులు డాక్టర్ నికితా దాస్ మాట్లాడుతూ ఈ లేజర్ దృష్టి దిద్దుబాటు చేయుటకు కంటికి సమగ్రమైన మూల్యాంకన అతికీలకమని అప్పుడే సరియైన సురక్షితమైన, ఫలవంతమైన చికిత్స అవకాశం కలిగిస్తుందని, ఇది అందరికీ సరిపోయే చికిత్స కాదని, మంచి ఫలితాలను సాధించాలంటే రోగి ఎంపిక కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

# సింహాచలంలో రథసప్తమి మహోత్సవం

**➪ లక్షల్లో భక్తులు హాజరు ➪ రథయాత్ర మార్గంలో పకడ్బందీ ఏర్పాట్లు ➪ రథయాత్ర సజావుగా సాగేందుకు రథం ప్రయాణించే మార్గాలను ముందుగానే పరిశీలిన**

**(సింహాచలం : మేజర్ న్యూస్)**

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో రథసప్తమి మహోత్సవాన్ని ఈ నెల 25వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం ఆలయ అధికారులు సన్నద్ధమైయ్యారు .ఈనెల 25 ఆదివారం రథసప్తమి సందర్భంగా లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఉదయం తొలిపూజల అనంతరం స్వామివారు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమిస్తారని, సంప్రదాయానుసారం నిత్యకళ్యాణం,ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తామని వెల్లడించారు. సాయంత్రం ప్రధాన ఘట్టమైన రథయాత్రను వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రథయాత్ర మార్గంలో పకడ్బందీ ఏర్పాట్లు రథయాత్ర సజావుగా సాగేందుకు రథం ప్రయాణించే మార్గాలను ముందుగానే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ తీగల తొలగింపు,లైటింగ్ ఏర్పాటు,భక్తుల నియంత్రణకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. రథం లాగేందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా సంప్రదాయానికి అనుగుణంగా పూర్తి చేశారు. భద్రత, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించడంతో పాటు, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించారు. అత్యవసర పరిస్థితులకు వైద్య శిబిరాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచారు. సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం భక్తుల సౌకర్యార్థం తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, విశ్రాంతి మండపాలు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య సిబ్బందిని నియమించారు. దర్శన క్యూలను క్రమబద్ధీకరించి భక్తులకు త్వరిత దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భక్తులకు దేవస్థానం విజ్ఞప్తి రథసప్తమి ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు శాంతియుతంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది. అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరింది. సింహాచల రథసప్తమి ఉత్సవం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ వైభవంతో ఉత్తరాంధ్ర ప్రజల హృదయాల్లో మరోసారి ప్రత్యేక స్థానం సంపాదించనుందని ఆలయ వర్గాలు భావిస్తున్నాయి.

# భారత్-న్యూజిలాండ్ టీ20 కు విశాఖ సన్నద్ధం

**● ఆన్‌లైన్ విక్రయాలే, ఆఫ్ లైన్ టికెట్లు లేవు ● నంబర్ సీటింగ్ విధానం అమలు.. క్రమశిక్షణ తప్పనిసరి ● స్టేడియం వద్ద కట్టుదిట్టమైన భద్రత, భారీ పోలీస్ బందోబస్తు**

**- సీపీ శంఖబత్ర బాగ్చి**

**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

విశాఖ వేదికగా ఈ నెల 28న జరగనున్న భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య నాల్గోవ టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్?ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఏసీఏ--వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ అధ్యక్షత వహించారు. మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, స్టేడియం నిర్వహణ, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. మ్యాచ్?కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధికారులు మాట్లాడుతూ, జనవరి 23న సాయంత్రం 5 గంటల నుంచి 'డిస్ట్రిక్ట్ బై జొమాటో' యాప్ ద్వారా మాత్రమే టికెట్ విక్రయాలు ప్రారంభమవుతాయని తెలిపారు. టికెట్లు పూర్తిగా ఆన్?లైన్?లోనే అందుబాటులో ఉంటాయని, ఎక్కడా ఆఫ్?లైన్ విక్రయాలు ఉండవని స్పష్టం చేశారు. దళారుల బెడద లేకుండా, పారదర్శకంగా టికెట్ విక్రయాలు జరగనున్నట్లు పేర్కొన్నారు.డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, ప్రేక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నంబర్ చేసిన సీటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన సీటులోనే కూర్చోవాలని, క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. స్టేడియం ప్రవేశ ద్వారాల వద్ద పటిష్టమైన భద్రతా తనిఖీలు నిర్వహించాలని, పార్కింగ్ ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే క్రికెట్ జట్లు, సహాయక సిబ్బంది భద్రతకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ, ఏసీఏతో సమన్వయంతో మ్యాచ్?ను జీరో వేస్ట్ మేనేజ్?మెంట్ విధానంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్టేడియం పరిసరాల్లో తగిన సంఖ్యలో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి, చెత్త సమస్య తలెత్తకుండా పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. తాగునీటి సౌకర్యాలను కూడా జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్డీఓ సంగీత్ మాథూర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి మ్యాచ్ కావడంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎక్కడా లోపాలు లేకుండా చూడాలని సూచించారు. జట్లు ప్రయాణించే మార్గాలు, స్టేడియం చుట్టుపక్కల ప్రాంతాలు, నగరంలోని ముఖ్య కూడళ్లలో అందచందాల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏసీఏ కౌన్సిలర్ దంటు విష్ణు తేజ్, ఏసీఏ సీఓఓ, డీసీపీ--1 సీ.హెచ్. మణికంఠ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఏపీఈపీడీసీఎల్ అధికారులు,ఏసీఏ అప్పలరాజి మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహా దారుణం..!!

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**



చారిత్రాత్మక కట్టడాలను పరిరక్షించడంలో కుటుంబ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. అభివృద్ధి జపం చేస్తూ చారిత్రాత్మక కట్టడాలు శిథిలావస్థలో ఉంటే వాటిని మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలేయడం పట్ల దుయ్యబడుతున్నారు. చారిత్రాత్మక సంపదగా కొనియాడబడుతున్న వుడా పార్కు సమీపంలోని లైట్ హౌస్ కు ఏళ్ల చరిత్ర ఉంది. దీనిని కాపాడడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. శిథిలావస్థకు చేరుకున్న లైట్ హౌస్ లోపల ఉన్న ఇనుప ఊచలు బయటకు కనిపించే స్థాయిలో కాంక్రీట్ పూర్తిగా దెబ్బతింది. పగుళ్లు ఏర్పడిన గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా రంగులు వేసి వదిలేసారు. పైగా లైట్ హౌస్ ఉత్సవం అంటూ ఘనంగా నిర్వహించారు. అధికారులకు ఉత్సవాలు నిర్వహించడం పై ఉన్న శ్రద్ధ లైట్ హౌస్ ను బాగు చేయడంపై లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న సందర్భంగా లైట్ హౌస్ ను చూసి ఆవేదన చెందడం జరిగింది. లక్షలాది రూపాయలు వెచ్చించి లైట్ హౌస్ ఉత్సవం నిర్వహించినప్పుడు, దానిని చారిత్రాత్మక సంపదగా భావించి, మరమ్మత్తుల చేయాల్సిన బాధ్యత తీసుకోవలసి ఉంది. కానీ ప్రభుత్వం అలా చేయకపోవడం వల్ల సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, శిథిలావస్థలో ఉన్న లైట్ హౌస్ కు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. లైట్ హౌస్ ప్రాంతాలను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామనిరాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పిన మాటలు వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉన్నాయని విపక్ష పార్టీల నేతలు ధ్వజమెత్తారు. అదే నిజమైతే శిథిలావస్థకు చేరిన వుడా పార్క్ వద్ద ఉన్న లైట్ హౌస్ మరమ్మతులు చేయాలిసింది అయి ఒట్టి మాటలు చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రజలను మోసం చేసే ప్రకటనలు ఇవ్వడం మానుకోవాలని చెబుతున్నారు. ఇప్పటికైన చారిత్రాత్మక కట్టడాలను కాపాడే ప్రయత్నాలు చేయాలని అంటున్నారు.

## బుడుమూరి గోవింద్ జన్మదిన వేడుకలు

– హాజరైన ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, జనవరి 21, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9 వ వార్డు టిడిపి ఇంచార్జి బుడుమూరి గోవింద్ జన్మదిన వేడుకలు పెదగదిలి జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాతూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే, నాయకులు కార్యకర్తలు మధ్య బుడుమూరి గోవింద్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బుడుమూరి గోవింద్ నిస్వార్ధపారుడు, మృధుస్వభావి, ప్రజాసేవలో చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అని పార్టీ కి అంకితభావం తొ పనిచేస్తాడని, అభివృద్ధి కొరకు పాటుపడే వ్యక్తి అని కొనియాడారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానివాహన కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, 13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, 9 వ వార్డు అధ్యక్షులు వి. సుబ్బరాజు, 12 వ వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు , పార్లమెంట్ కార్యదర్శు ఒమ్మి పోలరావు,13 వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, రేఖ జ్యోతి,11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, కాకి గంగరాజు, 9 వ వార్డు ప్రధాన కార్యదర్శులు బాదరు బాలరాజు, 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూ లక్ష్మి, గాడి సత్యం,నల్ల ఈశ్వరరావు,భరత్, ఒమ్మి రాజు, కందుల దుర్గ, మోహిని, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## జైల్లో అధికారులకు శిక్షణ తరగతులు

**ఆరిలోవ, జనవరి 21, మేజర్‌న్యూస్:** బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో, "జైలు పరిపాలనలో సాంకేతికత" అనే అంశంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం కేంద్ర కారాగారం, విశాఖ పట్నంలో బుధవారం ప్రారంభించారు. జైళ్ల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై జైలు అధికారులకు అవగాహన కల్పించడం మరియు



ఈ–ప్రిజన్స్, డిజిటల్ రికార్డు నిర్వహణ, వీడియో కాన్ఫరెన్సింగ్ వ్యవస్థలు, భద్రతా పర్యవేక్షణ, ఖైదీ నిర్వహణ సాఫ్ట్వేర్ తదితర అంశాలపై శిక్షణ అందించబడుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జైళ్లతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అధికారులు పాల్గొన్నారు. ప్రముఖ వనరుల వ్యక్తులు, అంశ నిపుణులచే ఉపన్యాసాలు మరియు ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడుతున్నాయి. ఈ శిక్షణా కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. జైళ్ల భద్రత, పరిపాలన, ఖైదీల పునరావాసంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ యం. మహేష్ బాబు, ఈ శిక్షణా కార్యక్రమ కోర్సు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు జైలు సిబ్బంది సామర్థ్యాభివృద్ధికి దోహదపడుతూ, జైలు పరిపాలనను జాతీయ స్థాయి ఉత్తమ ఆచరణలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శృంగవరపుకోట, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని 33/11 కె.వి తెన్ను బొడ్డవర సబ్–స్టేషన్ పరిధి లో గల పెద్దకండెపల్లి ఫీడర్ పరిదిలో గల చెట్టు కొమ్మలు తొలగించడానికి మరియు మరమ్మతులు కొరకు ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ బర్తపురం ఎస్టి కాలనీ, రాయవాని పాలెం, గవర పాలెం, రామన్న పాలెం ,అడ్డతీగ, రాజీ పేట, పెద్దకండెపల్లి తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సురేష్ బాబు బుధవారం తెలియజేశారు.

# డ్రగ్స్ వద్దు – చదువే ముద్దు...

### విద్యార్థులతో కలిసి నవ సమాజ నిర్మాణానికి విశాఖ నగర పోలీసుల చొరవ

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడి, విద్యాభివృద్ధి వైపు నడిపించాలనే సంకల్పంతో విశాఖ నగర పోలీసులు ప్రశంసనీయమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. "డ్రగ్స్ వద్దు – చదువే ముద్దు" అనే నినాదంతో మహారాణి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల సందేశాన్ని విస్తృతంగా చాటింది.నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 130 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పోలీసులు విద్యార్థులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, కుటుంబాలు, సమాజం కూడా నష్టపోతాయని విద్యార్థులకు వివరించారు. చదువే యువతకు నిజమైన ఆయుధమని, అదే వారి భవిష్యత్తును వెలుగుల బాటలో నడిపిస్తుందని పోలీసులు పిలుపునిచ్చారు. నినాదాలతో మార్మోగిన ప్రాంతం 'డ్రగ్స్ వద్దు – చదువే ముద్దు", "మత్తు పదార్థాలకు నో విద్యకు యెస్" అనే నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. విద్యార్థుల నినాదాలు అక్కడున్న వారందరిలోనూ చైతన్యం నింపాయి. స్టేషనరీ పంపిణీతో ప్రోత్సాహం





కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ పరికరాలను పోలీసులు అందజేశారు. చదువుపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, పోలీసులంటే భయపడే భావనను తొలగించి, మిత్రులుగా భావించేలా ఈ కార్యక్రమం దోహదపడిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో పోలీసుల కీలక పాత్ర మత్తు పదార్థాల నివారణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అంతా కలిసి ముందుకు రావాలని పోలీసులు సూచించారు. యువత సరైన మార్గంలో నడిస్తేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంచి, విద్యా విలువలను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం నవ సమాజ నిర్మాణానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకంగా నిలిచింది.

# మహిళలపై నేరాలకు అడ్డుకట్ట..

### అవగాహన ర్యాలీ నిర్వహించిన పోలీసులు

**విశాఖ క్రైం, జనవరి 21, మేజర్‌న్యూస్:** మహిళల భద్రత, గౌరవం, సాధికారత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతనే స్పష్టమైన సందేశంతో విశాఖ నగర పోలీసులు ప్రజల ముందుకు వచ్చారు. మహిళలపై జరుగుతున్న నేరాలను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంతో నగర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు.సమిష్టి బాధ్యతగా మహిళా భద్రత మహిళలపై జరుగుతున్న అన్యాయాన్ని మౌనంగా సహించకుండా ధైర్యంగా ఎదిరించాలని, బాధితుల పక్షాన నిలవాలని విశాఖ నగర పోలీసులు పిలుపునిచ్చారు. మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, కుటుంబాలు, విద్యాసంస్థలు, కార్యాలయాలు,సమాజం మొత్తం కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆపద వేళ సహాయ మార్గాలపై అవగాహన ఆపద సమయంలో మహిళలు వెంటనే సహాయం పొందేందుకు అందుబాటులో ఉన్న రక్షణ సౌకర్యాలు, ఫిర్యాదు మార్గాలు వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని భద్రత కోసం వినియోగించుకుంటే నేరాలను ముందుగానే నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు.గౌరవ భావమే సమానత్వానికి పునాది మహిళల పట్ల గౌరవ భావం, మర్యాదతో కూడిన సంభాషణ, సమానత్వ దృక్పథం పెంపొందితేనే నేరరహిత సమాజం సాధ్యమని పోలీసులు స్పష్టం చేశారు. చిన్న వయసు నుంచే పిల్లల్లో మహిళల పట్ల గౌరవం, బాధ్యతాభావం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాధితులకు పూర్తి భరోసా మహిళలపై నేరాలకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, పోలీసు శాఖ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితుల గోప్యతను కాపాడుతూ, చట్టపరమైన చర్యలను వేగంగా చేపడతామని తెలిపారు. సురక్షిత విశాఖ దిశగా అడుగులు మహిళలు స్వేచ్ఛగా, భయంలేకుండా జీవించే నగరంగా విశాఖను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విశాఖ నగర పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన విశాఖ సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పోలీసులు పిలుపునిచ్చారు.

# రియల్ ఎస్టేట్ కు ఇండస్ట్రీ హోదా ఇవ్వాలి

### యూనియన్ బడ్జెట్ 2026 నేపథ్యంలో డెవలపర్ల విజ్ఞప్తి



**విశాఖపట్నం, జనవరి 21 మేజర్‌న్యూస్:** యూనియన్ బడ్జెట్ 2026 సమీపిస్తున్న నేపథ్యంలో రియల్ఎస్టేట్ రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ (పరిశ్రమ హోదా) కల్పించాలని డెవలపర్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పరిశ్రమ హోదా లభిస్తే సంస్థాగత రుణాలు సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు అప్పుల వ్యయం తగ్గి, ప్రాజెక్టుల అమలు వేగవంతమయ్యే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. రియల్ఎస్టేట్ రంగం పెద్ద ఎత్తున ఉపాధిని కల్పిస్తూ సిమెంట్, ఉక్కు, నిర్మాణ సేవలు వంటి అనుబంధ రంగాలకు బలంగా నిలుస్తున్నప్పటికీ, ఇతర ఇన్‌ఫ్రా–లింక్డ్ రంగాల మాదిరిగా అధికారిక రుణాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఇ. అశోక్ కుమార్ మాట్లాడుతూ, "ఇండస్ట్రీ హోదా వస్తే డెవలపర్లు తక్కువ ఖర్చుతో ఫండింగ్? సమీకరించగలరు. ప్రాజెక్టులు సమయానికి పూర్తవుతాయి. అలాగే రంగంలో పారదర్శకత, విశ్వసనీయత పెరుగుతుంది" అని అన్నారు. ప్రస్తుతం రియల్ఎస్టేట్ రంగానికి అవసరమయ్యే నిధుల్లో పెద్ద భాగం అధిక వడ్డీతో కూడిన ప్రైవేట్ సోర్సులు, స్ట్రక్చర్డ్ ఫైనాన్స్ లేదా అనధికారిక అప్పుల ద్వారా వస్తోందని ఆయన తెలిపారు. దీని వల్ల మూలధన వ్యయం పెరిగి, ప్రాజెక్టుల డెలివరీపై ప్రభావం పడుతోందన్నారు. ఇండస్ట్రీ హోదా కల్పిస్తే బ్యాంకులు, సంస్థాగత రుణ సంస్థలు రియల్ఎస్టేట్ రంగాన్ని మరింత స్థిరమైన విధానంతో పరిగణించి వర్కింగ్ క్యాపిటల్, దీర్ఘకాలిక రుణాలను పోటీ వడ్డీరేట్లతో అందించే అవకాశం ఉంటుందని వివరించారు. "ప్రాజెక్టుల వ్యవధి, అప్పు ఖర్చు మధ్య ఉన్న తేడానే పెద్ద సమస్య. అప్పులు చౌకగా లభిస్తే డెలివరీ సామర్థ్యం మెరుగుపడుతుంది" అని అశోక్ కుమార్ తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న మధ్యస్థ, ప్రాంతీయ బిల్డర్లు కూడా రుణాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇండస్ట్రీ హోదా వల్ల రంగంలో ప్రొఫెషనలిజం పెరుగుతుందని డెవలపర్లు అభిప్రాయపడ్డారు.

సంస్థాగత ఫండింగ్ వస్తే కఠిన పరిశీలన, మెరుగైన డాక్యుమెంటేషన్, పారదర్శక రిపోర్టింగ్ తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. "ఇండస్ట్రీ హోదా వల్ల బాధ్యత పెరుగుతుంది. సంస్థాగత రుణదాతలు డ్యూ డిలిజెన్స్‌పై ఎక్కువగా దృష్టి పెడతారు. ఇది మార్కెట్ ప్రొఫెషనలిజాన్ని పెంచుతుంది" అని అశోక్ కుమార్ వెల్లడించారు. ఇటీవలి కాలంలో ఎండ్–యూజర్ సెంటిమెంట్ మెరుగుపడటం, పెద్ద హౌసింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి కొనసాగుతున్న నేపథ్యంలో ఈ డిమాండ్? ప్రాధాన్యం సంతరించుకుందని డెవలపర్లు తెలిపారు. సమయానికి ప్రాజెక్టుల పూర్తినే కొనుగోలుదారుల విశ్వాసానికి కీలకమని పేర్కొంటూ, ఫండింగ్? ఖర్చు తగ్గితే ఆలస్యాలు తగ్గి అదనపు ఖర్చులు నియంత్రణలోకి వస్తాయని వెల్లడించారు.




# అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లుపై పరిశీలన



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 21, మేజర్‌న్యూస్:** అతి త్వరలో జరగబోవు విశాఖ ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా అనకాపల్లిలో అనకాపల్లి ఉత్సవ్ నిర్వహించాలని మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సదుద్దేశంతో బుధవారం అనకాపల్లి విచ్చేసిన టూరిజం అధికారులతో మరియు ఈవెంట్ ఆర్గనైజర్స్ తో కలిసి పరిసరాలను పరిశీలించి అనకాపల్లి ఉత్సవ్ వివరాలు తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇంచార్జ్ డిస్టిక్ టూరిజం ఆఫీసర్ మనోరమ , శ్రియస్ మీడియా సంస్థ, పోలీస్ శాఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యాలయాల పరిసరాల్లో పొగాకు విక్రయాలు నిషేదం

**- కోట్పా యాక్ట్ నిబంధనల అతీక్రమణపై రూరల్ పోలీసులు ఫైర్**



**అనకాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** అపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొప్పాక, సిరసపల్లి గ్రామాలలో స్కూల్స్, కాలేజీస్ వద్దగల వివిధ పాన్ షాప్‌లపై బుధవారం రూరల్ పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. కోట్పా యాక్ట్ నిబంధనల ప్రకారం విద్యాలయాలు (స్కూల్స్ ఒ కాలేజీలు) పరిసరాలలో 100 యార్డుల దూరంలో టొబాకో ఉత్పత్తులు (సిగరెట్లు, గుట్కా, ఖైనీ తదితరాలు) అమ్మకాలు చేయడం నిషేధించబడినవని, ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ అమ్మకాలు చేసిన షాప్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస రవికుమార్ తెలిపారు. ఈ ఆపరేషన్ లో అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, అనకాపల్లి ఈగల్ టీమ్ పాల్గొన్నారని అన్నారు.

# డ్వాక్రా గ్రూపు వెనక ఉన్న వారిని వెంటనే బయటికి పెట్టాలి

**- వారి నుండి అక్రమ వసూలు చేసిన వారి పై కేసు నమోదు చేయాలి - ల అక్రమముసేలను రుణం ఇస్తే రణమే! - వెలుగులో చేతివాటం!**



**అచ్యుతాపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణాలు ద్వాక్రా మహిళలకు ఊరటనివ్వాల్సిన సమయంలో, అవే రుణాలు తలనొప్పులుగా మారుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రుణం మంజూరైందన్న ఆనందం ఒకవైపు ఉంటే, అధికారి జేబు నింపాల్సిన పరిస్థితి మరోవైపు మహిళలను సతమతానికి గురిచేస్తోందని అరోపణలు వెలువడుతున్నాయి. బ్యాంకు నుంచి రుణం మంజూరైన వెంటనే 'శ్రీనిధి నుంచి వచ్చిన డబ్బుల్లో నా వాటా ఏమైంది?' అంటూ సంబంధిత వెలుగు అధికారి ఒత్తిడి చేస్తున్నాడని డ్వాక్రా మహిళలకు తలనొప్పులు డ్వాక్రా మహిళలు వాపోతున్నారు. తనకు రావాల్సిన వాటా ఇవ్వకపోతే అదనపు వడ్డీ భారం తప్పదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడన్న ప్రచారం జరుగుతోంది. కొందరు మహిళలు భయంతో మాట్లాడలేకపోతున్నారని, వసూలు చేసిన డబ్బుల్లో వాటాలు పై మాటలు బహిరంగంగానే వినిపిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది చేతివాటం ప్రదర్శించకుండా పర్యవేక్షించాల్సిన అధికారి స్వయంగా ఈ విధమైన దండయాత్రకు పాల్పడుతున్నాడన్న విమర్శలు మరింత తీవ్రమవుతున్నాయి. ఫలితంగా కింది స్థాయి సిబ్బంది కూడా డ్వాక్రా మహిళలను పిండి పిప్పి చేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో మంజూరైన దాదాపు ప్రతి రుణంలోనూ శాతం లెక్కన వసూలు జరుగుతోందని తెలిసింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపడితే తెరవెనుక సాగుతున్న అక్రమాల నిజస్వరూపం బయటపడే అవకాశముందని ప్రజాసంఘాలు కోరు తున్నాయి. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన పథకాలు కొందరి చేతుల్లో దోపిడీ సాధనాలుగా మారకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

# పలుమార్లు గంజాయి కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి అరెస్టు

**- గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం - నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ**



**నర్సీపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం సబ్ డివిజన్, నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరిపై పి ఐ టి. ఎన్డిపిఎస్ చట్టం అమలు చేయడం జరిగిందని నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రేవతమ్మ తెలిపారు. విలేకరులు అందించిన సమాచారం మేరకు ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు నిందితులు విశాఖ సెంట్రల్ జైలుకు తరలించామని తెలిపారు. అనకాపల్లి (నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్), లో బుధవారం అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను సంపూర్ణంగా నిర్మూలించాలన్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పదేపదే గంజాయి నేరాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు పై అత్యంత కఠినమైన పిఐటి. ఎన్డిపిఎస్ కింద ఉత్తర్వులు జారీ చేయబడగా నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి. శ్రీనువాసరావు పర్యవేక్షణలో, నర్సీపట్నం రూరల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మరియు సబ్ ఇన్స్పెక్టర్ లు ప్రత్యేకమైన ఆపరేషన్ నిర్వహించి నిందితుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితుడు మాకిరెడ్డి రాజశేఖర్ తండ్రి సత్యనారాయణ,31 సంవత్సరములు, కులం కె. వెలమ, గబ్బడ గ్రామం , నర్సీపట్నం మండలం, అనకాపల్లి చెందినవాడు రూరల్ పోలీస్ స్టేషన్ జతీ .అశీ .199 /2023 అండర్ సెక్షన్ 20(ఏ)(అఅ) (దీ), 25 తీ/ష 8(ఏ) శీట యన్.డి. పి.యస్. యాక్ట్ లో 18 కేజీలు , కసిశీకోట పోలీస్ స్టేషన్ జతీ .అశీ. 100/2023 అండర్ సెక్షన్ 20(దీ)(××) (జ), 25 తీ/ష 8(ఏ)శీట ఎన్. డి.పి.యస్. యాక్ట్ కేసులో 50 కేజీలు పెందుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ క్రైమ్ .నెం. 65/2018 అండర్ సెక్షన్ 20 (ఏ), 25 ) తీ/ష 8 (జ) ఎన్ డి పి ఎస్ యాక్ట్ -- 104 కేజీలు మొత్తం మూడు గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదై ఉన్నాయి ఉన్నాయని తెలిపారు. నిందితుడు నిరంతరం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి హానికరంగా మారడంతో ఎస్పీ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఇతడిని ఏడాది పాటు నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అరెస్ట్ వివరాలు: నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ , ఎస్. ఐ. రాజారావు గార్లు మరియు సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నిందితులను విశాఖపట్నం సెంట్రల్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. జిల్లాలో గంజాయి వ్యాపారం చేసినా లేదా రవాణాకు సహకరించినా, పండించిన,గంజాయి వ్యాపారస్థులకి మధ్యవర్తిత్వం చేసిన, గంజాయి నిల్వచేసిన ఉపేక్షించేది లేదు. ప్రతి ఒక్కరిపై నిఘా ఉంది. పునరావృత నేరాలకు పాల్పడే వారిపై. పిఐటి. ఎన్డిపిఎస్ యాక్ట్. పీడీ యాక్ట్ ద్వారా వారి యొక్క అక్రమ ఆస్తులు జప్తు వంటి కఠిన చట్టాలను ప్రయోగించి, జైలుకు పంపడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# పాన్ షాపులో మద్యం 161సీసాలు.. వ్యక్తిఅరెస్ట్



**నక్కపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలం లోని చినదొడ్డిగల్లు గ్రామంలోని ఒక పాన్ షాపులో 161 మద్యం సీసాలు స్వాధీనపరుచుకు న్నట్లూ ఎస మల్లేశ్వరరావు చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన కె.రామకృష్ణను అరెస్టు చేసినట్లు . సిఐమురళి ఆధ్వర్యంలో బుధవారం బెల్ట్ షాపులపై దాడులు చేయగా రూ.42,880 విలువైన 65 బీరు బాటిల్స్, 96 మద్యం బాటిళ్లు దొరికాయన్నారు. దీంతో కేసు నమోదు చేశామని చెప్పారు. నిందితుడు గ్రామానికి చెందిన కె.రామకృష్ణను అరెస్టు చేసి రిమాండ్కు తరలించామన్నారు.




# మహిళలు, పిల్లల భద్రతకు మరిన్ని పటిష్ట చర్యలు : ఎస్పీ దామోదర్



**విజయనగరం, జనవరి 21 (మేజర్ న్యూస్) :** విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ బుధవారం సందర్శించారు .పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్లో రికార్డు రూమ్, కంప్యూటర్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డులను, మహిళలపై జరిగిన అఘాయిత్యాలపై నమోదైన కేసుల దర్యాప్తు వివరాలను అడిగితెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో భాగంగా సీజ్ చేసిన వస్తువులను ప్రాపర్టీ రిజిస్టర్లో నమోదు చేస్తున్నది, లేనిది అధికారులను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసుల సిడి ఫైల్స్ ను పరిశీలించి, దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు. మహిళా పోలీసు స్టేషన్ను ఆశ్రయించే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో విని, సహాయపడాలన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే అఘాయిత్యాల పట్ల, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, శక్తీ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోక్సో కేసులలో నిర్ణీత గడువులోగా సంబంధిత కోర్టులలో అభియోగ పత్రాలు దాఖలు చేసి, నిందితులకు శిక్ష పడే విధంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ దామోదర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐ ఇ.నరసింహమూర్తి, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, మహిళా పోలీస్ స్టేషన్ ఎసచవతీతీచలు పాల్గొన్నారు.



# విజయనగరం కంటోన్మెంట్ ఉన్నత పాఠశాల సందర్శించిన జిల్లా కలెక్టర్



**విజయనగరం, జనవరి 21 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి దత్తత తీసుకున్న విజయనగరం కంటోన్మెంట్ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరు పరిస్థితి, బోధన విధానాలపై సమీక్షించారు. పాఠశాలలో ప్రస్తుతం సీ, డీ గ్రేడ్స్లో ఉన్న రైజింగ్ స్టార్స్ విద్యార్థులను క్రమంగా ఏ,బీ గ్రేడ్స్ సాధించే షైనింగ్ స్టార్స్గా తీర్చిదిద్దే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థి విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా బోధన అందించాలని సూచించారు. అలాగే తరచూ గైర్హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి, విద్య ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. హాజరు శాతం పెంపుతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శతశాతం ఫలితాలు సాధించే విధంగా సాధించే విధంగా విద్యా బోధన గావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని ఎం. కాంచనతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ను సందర్శించిన ఆర్బీఐ మాజీ గవర్నర్



**మెరకముడిదాం జనవరి 21 మేజర్ న్యూస్ :** ఆర్.బి.ఐ మాజీ గవర్నర్ శ్రీయుతులు దువ్వూరు. సుబ్బారావు బుధవారం పాఠశాలల సందర్శన మెరకముడిదాం మండల విద్యా చరిత్రలో ఒక చిరస్మరణీయమైన రోజుగా మిగిలిపోతుందని మండలంలోని విద్యావేత్తలు, పాఠశాలల అధ్యాప కులు అభివర్ణిస్తున్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ యతులు దువ్వూరు. సుబ్బారావు మెరకముడిదాం మండలంలోని గర్భాం మండల పరిషత్ పాఠశాలతో పాటు గర్భాం మోడల్ స్కూల్ను బుధవారం అత్యున్నత మైన ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు గవర్నరుగా పని చేసిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరు సుబ్బారావు మండలం లోని పాఠశాలల ను సందర్శిం చడం సుదినంగా భావించాలి. గవర్నర్ పర్యటన విద్యా వ్యవస్థలో చిరస్మరణీ యంగా నిలిచిపోతుంది. ఒక మారు మూల మండలం లోని ఆర్బీఐ మాజీ గవర్నర్ పర్యటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్శనలో ఆయనతో పాటు విద్యాశాఖకు చెందిన అధికారులు బొండపల్లి విద్యాశాఖ అధికారి అల్లు వెంకటరమణ , జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి ఆర్.అనిల్ మరియు పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖాధికారులు ఎం.చంద్రశేఖరరావు టి. ధర్మశ్రీను లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి డివిఎస్ అరుణ మరియు ఉపాధ్యాయ బృందం వారికి ఘనస్వాగతం పలికారు. పాఠశాల పురోగతిని దువ్వూరు కు వివరించారు. ముందుగా గర్భాం మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన గవర్నర్ పాఠశాల ప్రగతితో పాటు విద్యార్థుల ప్రమాణాలను పాఠశాల ప్రధానోపాధ్యా యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణా లను సుబ్బారావు గారు స్వయంగా పరిశీలించారు. చిన్నారుల భాషా నైపుణ్యాలు మరియు గణిత సామర్థ్యాల పట్ల వారికున్న జిజ్ఞాసకు ముగ్ధులైన ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్?లో పదవ తరగతి విద్యార్థులతో ఆయన ప్రత్యేకంగా ముఖాముఖి కార్యక్రమంను నిర్వహించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవసరమైన స్ఫూర్తిని, క్రమశిక్షణను విద్యార్థిని, విద్యార్థులకు బోధించారు. ప్రయోగశాలలను సందర్శించారు. పాఠశాలలోని సమకూరిన అత్యాధునిక వసతులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ, ఫిజిక్స్, బోటనీ మరియు జువాలజీ ల్యాబ్?లను సందర్శించి ప్రయోగాలలో విద్యార్థులకు అందుతున్న ప్రమాణాలను స్వయంగా తెలుసుకున్నారు. పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలు, బోధనా పద్ధతులు మరియు విద్యార్థుల ప్రతిభ పట్ల శ్రీ దువ్వూరు సుబ్బారావు గారు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంతటి మహోన్నత స్థాయి వ్యక్తి తమ పాఠశాలను సందర్శించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# రామతీర్థం హుండీల ఆదాయం 27.78 లక్షలు



**నెల్లిమర్ల, జనవరి 21, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానానికి ధర్మ హుండీల ద్వారా రూ. 22.78 లక్షలు ఆదాయం లభించింది. బుధవారం జిల్లా దేవా దాయ ధర్మ దాయ శాఖ సహాయ కమిషనర్ కె శిరీషా పర్యక్షణలో హుండీల లెక్కింపు నిర్వహించారు. మూడు నెలలకు గాను ఈ ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ వై శ్రీని వాసరావు వెల్లడించారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో విజయనగరం ఇన్స్పెక్టర్ జి శ్యామ్ ప్రసాద్, బొబ్బిలి వేణుగోపాలస్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి లక్ష్మణరావు, నెల్లిమర్ల పోలీసుశాఖ, రామతీర్థం సచివాలయ సిబ్బంది, గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

## - డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** గ్రామపంచాయతీలో ఇళ్ల పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో మరడ వెంకటరమణ సూచించారు. మండల పరిధిలోని ఆరికతోట సచివాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది రూ. 64 లక్షల 23వేలు 810లు వసూళు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు రూ. 22 లక్షల 12వేల 317లు మాత్రమే వసూళ్లైందని తెలిపారు. ముఖ్యంగా గ్రామ కార్యదర్శులు ఈ నెలాఖరులోగా లక్ష్యాలు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరులో శతశాతం ఇళ్ల పన్నుల వసూళ్లు ఆన్లైన్ మోడ్ ద్వారా వసూళు చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 35 శాతం మాత్రమే ఇళ్ల పన్నుల వసూళ్లు జరిగాయని తెలిపారు. అలాగే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సచివాలయ ఉద్యోగులతో మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ కుటుంబం నుంచి ఈ డేటా సేకరించాలని సూచించారు. అలాగే గ్రామంలో అపారిశుధ్యం నిర్మూళనకు అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా విధి కాలువలు శుభ్రంచేయడం, రక్షిత మంచినీటి పథకం క్లోరినేషన్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, జనవరి 21 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బాడంగి మండలంలో ఈ నెల 19 నుంచి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రేజేరు, పినపెంకి గ్రామాల్లో శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో 72 చూడు పరీక్షలు, 154 పశువులకు నట్టల నివారణ మందులు, 75 పశువులకు గర్భకోశ చికిత్సలు చేయగా, 200 కోళ్లకు వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోకులాలు--పల్లె పండగ, హరితగోపాలం, పశు బీమా పథకం, పశుకిసాన్ క్రెడిట్ కార్డు తదితర పథకాలపై పశువైద్యాధికారులు డా. ఎం. సత్యన్నారాయణ, డా. ఎం. సతీష్ కుమార్ నాయుడు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో ఉచిత పశు వైద్య శిబిరం



**ఆనందపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాథపురం లో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 85 ఆవులకు లంపి స్కిన్ వ్యాధి టీకాలు వెయ్యగా . 35 లేగ దూడలకు, గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని. సుమారు 15 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల గురించి తనిఖీ చేసి తగు మందులు ఇచ్చామని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ చెప్పారు. రైతులకు 1962 వాహనం ద్వారా పశు వైద్యాన్ని సద్వినియోగం పరచుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంక శ్రీను, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్ కు అభినందనలు తెలిపిన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుల



**ఆనందపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి జి. విద్యాధరి గారిని జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్?లోని ఆమె ఛాంబర్‌లో కలిసిన సభ్యులు, ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సామాజిక అంశాలు మరియు విజిలెన్స్ కమిటీ పరిధిలోని అంశాలపై చర్చించారు. జిల్లా అభివృద్ధిలోనూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందేలా చూడటంలోనూ జాయింట్ కలెక్టర్ కి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు. జేసీని కలిసిన వారిలో జిల్లా విజిలెన్స్ ు మానిటరింగ్ కమిటీ సభ్యులు: టి. సుబ్బరాయుడు గుండ అప్పలరాజు బోనెల ఏసేపు దుమ్మెద అప్పలసూరి జలగడుగుల శ్రీనివాసు జీవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## 23-26 జనవరి 2026 తేదీలలో మూడవ నేషనల్ పారా కబడ్డీ టోర్నమెంట్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 21, మేజర్‌న్యూస్:** మూడవ నేషనల్ పారా కబడ్డీ టోర్నమెంట్ జనవరి 23–26 వరకు విశాఖపట్నంలోని ఏ ఏం టీ జడ్ లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్ లో 20 రాష్ట్రాల జట్లు పాల్గొంటాయి, ఇది పురుషుల ఆర్థోపెడిక్ లింబ్ డిసబిలిటీ వర్గానికి చెందిన క్రీడాకారులకు మాత్రమే ఉద్దేశించబడింది. ఈ టోర్నమెంట్ పారా కబడ్డీ క్రీడాకారులకు బలమైన జాతీయ వేదికను అందించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం గ్రాస్ రూట్స్ నుండి ఉన్నత స్థాయి పోటీ వరకు మార్గాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

# మద్యం మత్తులో ఆకతాయిల అరాచకం..!!



**గాజువాక, జనవరి 21, మేజర్‌న్యూస్:** విశాఖ గాజువాక వంటిల్లు జంక్షన్‌లోని మద్యం దుకాణం వద్ద మరోసారి అలజడి చెలరేగింది. మద్యం మత్తులో రెచ్చిపోయిన ఇద్దరు యువకులు కళాసిగా గుర్తించిన వ్యక్తిపై పిడిగుద్దులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో శాంతిభద్రతల నిర్వహణపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి. ముఖ్యంగా,తరచూ జరుగుతున్న ఘర్షణలకు ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారన్న ప్రశ్న స్థానికుల్లో ఇప్పుడు వినిపిస్తోంది. నిత్యఘటనలైనా పర్యవేక్షణ శూన్యం గా మారింది. గాజువాక వంటిల్లు జంక్షన్‌లోని మద్యం దుకాణం వద్ద ప్రతిరోజూ గొడవలు జరుగుతున్నాయనే ఆరోపణలు కొత్తవి కావు. అయినప్పటికీ, నిరంతర పోలీసు పర్యవేక్షణ లేకపోవడం, గస్తీ పెంచకపోవడం వల్ల ఆకతాయిలకు అదుపు లేకుండా పోతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రమాద ప్రాంతంగా గుర్తించి ప్రత్యేక చర్యలు ఎందుకు అమలు కాలేదు? అన్న సందేహం వెల్లువెత్తుతోంది. ముందస్తు నివారణ లోపించిన తీరుపై ఆగ్రహం మద్యం మత్తులో హల్చల్ సాధారణమైపోయిన ఈ ప్రాంతంలో, ముందస్తు నివారణ చర్యలు చేపట్టకపోవడం పోలీసు వైఫల్యమేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గొడవలు జరుగుతున్నా హెచ్చరికలు, నియంత్రణ చర్యలు, ఆకతాయిలపై కఠిన చర్యలు కనిపించకపోవడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తోందని చెబుతున్నారు.

### కళాసిపై దాడి..చివరి హెచ్చరికా..

కళాసిపై జరిగిన దాడి తీవ్రతతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు స్పందించి ఆసుపత్రికి తరలించకపోతే పరిస్థితి మరింత విషమించేదని ప్రజలు చెబుతున్నారు. ఇంతటి ఘటన జరిగిన తరువాతైనా అధికారులు మేల్కొంటారాన్న ప్రశ్న ప్రజల నోట వినిపిస్తోంది. ప్రజాభద్రత కంటే మద్యం దుకాణాలకే ప్రాధాన్యమా గా మారింది.మద్యం దుకాణం చుట్టూ జరుగుతున్న అరాచకాలతో మహిళలు, వృద్ధులు, పిల్లలు భయాందోళనకు గురవుతున్నారు. అయినప్పటికీ దుకాణం వద్ద నియంత్రణ చర్యలు కఠినంగా అమలు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజాభద్రత కంటే మద్యం విక్రయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా చర్యలు లేకపోవడం పోలీసు శాఖ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శలు వచ్చిపడుతున్నాయి.ఎన్నిసార్లు స్థానికుల ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం తో నిత్యం ఈ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించకపోవడం వల్లే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. కఠిన చర్యలు లేకపోతే పరిస్థితి మరింత చేదు వంటిల్లు జంక్షన్‌లో తక్షణమే శాశ్వత గస్తీ, ఆకతాయిలపై కఠిన చర్యలు, మద్యం దుకాణం చుట్టూ నియంత్రణ చర్యలు అమలు చేయాలని సీపీ ను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏయూ క్రాష్ కంట్రీ పురుషుల ఛాంపియన్స్

## ఎస్ వి ల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీమిలి, మహిళల ఛాంపియన్స్ ప్రగతి వ్యాయామ కళాశాల విజయనగరం




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల, మహిళల క్రాష్ కంట్రీ పోటీలు బుధవారం ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైదానంలో జరిగాయి. ఈ పోటీలను లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఎ.వి. ఎస్ కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ గోపీకృష్ణ పాల్గొని ప్రారంభించారు. ఈపోటీల్లో ఏయూ ఎఫిలియేషన్ కు చెందిన వివిధ కళాశాలల క్రీడాకారులు క్రాస్ కంట్రీ పోటీల్లో పాల్గొన్నారు. ఆల్ రౌండ్ ఛాంపియన్స్ పురుషుల విభాగంలో బీ మిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ విజేతగా నిల్చింది. మహిళల విభాగంలో ప్రగతి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఆల్ రౌండ్ చాంపియన్స్ గా నీలిచారు. ఇండివిడ్యువల్ గా మహిళలు విభాగంలో టి వాణి గొన్న కాలేజ్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గోల్డ్ మెడల్ సాదించగా, ద్వితీయ స్థానంలో కె. దివ్యదుర్గ చైతన్య డిగ్రీ పీజి కళాశాల గాజువాక సిల్వర్ మెడల్, ఎస్ గాయత్రీ ప్రగతి వ్యాయామ విద్యావిభాగం బ్రాంజ్ మెడల్ సాదించారు. పురుషుల విభాగంలో గోల్డ్ మెడల్ ప్రకాష్ సింగ్ రాథోడ్ ప్రగతి వ్యాయామ విద్యావిభాగం, సిల్వర్ మెడల్ డి రవి గాజువాక ఎసిబివిపి, బ్రాంజ్ మెడల్ ఎం.టి. నారాయణ యలమంచిలి ఎస్ జి ఏ వేజేత లు గా నిలిచారు. విజేతలకు డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ గోపీకృష్ణ తదితరులు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ గౌరీ శంకర్, గాయత్రి విద్యాపరిషత్ పిడీ కిశోర్, ఏయూ వ్యాయమ విద్యా విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు డాక్టర్ కిరణ్మయి,గెస్ట్ ఫాకల్టీ ఉదయ్, డాక్టర్ సత్యనారాయణ, కళాశాలల పీడీలు. క్రీడాకారులు పాల్గొన్నారు.

# పద్మనాభం సిఐ సి హెచ్ శ్రీధర్ చేతుల మీదుగా జర్నలిస్ట్ కు ఆర్థిక సహాయం



**పద్మనాభం, జనవరి 21, మేజర్‌న్యూస్:** పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ చేతుల మీదుగా డెమోక్రసీ రిపోర్టర్ డి రామమునాయుడు కు బుధవారం ఆర్థిక సహాయం చేసారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన రామునాయుడు కు సుమారు మూడు నెలల విశ్రాంతి అవసరమని వైద్యులు తెలపడంతో , మంచానికే పరిమితం అవ్వటం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక జర్నలిస్ట్ లు కొంతమంది కలిసి మండలంలో ఉన్నటువంటి అన్ని పార్టీలకు సంబంధించిన మండల స్థాయి నాయకులకు విషయం తెలియజేశారు. వెంటనే స్పందించిన కొంతమంది నేతలు రూ. 27,000 సహాయం చేశారు. స్థానిక నేతలు ఇచ్చిన ఈ రూ. 27,000 లను పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ చేతుల మీదుగా బుధవారం రామునాయుడు స్వగృహానికి వెళ్లి అందించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పద్మనాభం మండలంలో ఉన్నటువంటి జర్నలిస్ట్ మిత్రులంతా ఒక కుటుంబంలా కలిసి ఉంటారని, ఎవరికి ఏ ఆపద వచ్చినా ఒకరికి ఒకరు తోడుగా నిలుస్తారని చెప్పడానికి ఇలా ఆర్థిక సహాయం చేయడమే ఒక నిదర్శనమని తెలిపారు. రామునాయుడు కి సహాయం చేసిన స్థానికంగా ఉన్న నేతల మంచి మనసుకి సూచిక అని పేర్కొన్నారు. అనంతరం జర్నలిస్ట్ రామునాయుడు కి, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం రిపోర్టర్ రామునాయుడు మాట్లాడుతూ తనకు సహాయం చేసిన రాజకీయ నేతలు,జర్నలిస్ట్ సోదరులకు తన తరపున,తన కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రిపోర్టర్ లు రాజు, త్రినాథ్, రాజు పాల్గొన్నారు.

# అరసవల్లి ఉత్సవాలపై హోం మంత్రి సమీక్ష..

**- భక్తుల భద్రతే ముఖ్యం - అధికారులకు దిశానిర్దేశం**



**శ్రీకాకుళం, జనవరి 21, మేజర్‌న్యూస్:** అరసవల్లి క్షేత్రంలో జరిగే రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఆమె జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న ఉత్సవాల ఏర్పాట్లు, భద్రతా చర్యలపై ఉన్నతాధికారులతో కలిసి ఆమె ప్రత్యేకంగా సమీక్షించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లను క్రమబద్ధీకరించాలని, ముఖ్యంగా ట్రాఫిక్ మళ్లింపు విషయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, పోలీసు, రెవెన్యూ విభాగాల మధ్య సమన్వయం ఉంటేనే ఉత్సవాలను దిగ్విజయం చేయగలమని ఆమె పేర్కొన్నారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రథసప్తమి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరారు. అనంతరం జిల్లాలోని ప్రస్తుత శాంతిభద్రతల పరిస్థితిపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. అంతకుముందు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న హోం మంత్రికి జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, శ్రీకాకుళం శాసనసభ్యులు గోండు శంకర్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బరితెగించిన ఇసుక బకాసురులు

**- వంశధార నుండి యదేచ్చగా ఇసుక తరలింపు - వంశధార కరకట్ట కు గండి కొట్టి నదీ గర్భంలోనికి రహదారి నిర్మాణం - తహసీల్దార్ కు ఫోనుటూరు గ్రామస్తులు పిర్యాదు - ఇసుక ర్యాంపును పరిశీలించిన తహసీల్దార్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ - అర్ధ రాత్రి భారీ ఎత్తున పహారా నడుమ ఒడిశా కు ఇసుక తరలింపు**





**కొత్తూరు, జనవరి 21, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ఫోనుటూరు పంచాయితీ పరిది బంకి గ్రామం సమీపంలో వంశధార నదీ గర్భం నుండి ఇసుక బకాసురులు అర్ధ రాత్రి పెద్దఎత్తున ఇసుక తరలిస్తున్నారు. వంశధార కరకట్ట భారీ గండి కొట్టి గండి గుండా నదిలోనికి అక్రమంగా నిభందనలు వ్యతిరేకంగా రహదారి నిర్మించి పెద్ద ఎత్తున ఒడిశా తో సహా ఆంధ్ర లో పలు ప్రాంతాలకు ఇసుక అర్ధ రాత్రి భారీ ఎత్తున అక్రమార్కులు తరలిస్తున్నారు. ఇతరులు ఎవ్వరు నదిలోనికి రాకుండా ఇసుక బకాసురులు భారీ ఎత్తున గుండాలు పహారా కాస్తున్నారు. బకాసురులు అనుమతి లేనిదే నదిలోనికి వెళ్లే ప్రసక్తి లేదు. నిత్యం నదీ గర్భంలో యంత్రాలతో త్రావ్వకాలు జరిపి రోజుకు రెండు వందల ట్రిప్పర్లు తో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక బకాసురులు భారీ ఎత్తున ఇసుక త్రావ్వకాలు జరుపుతున్న భూ గర్భ గనుల శాఖ అధికారులు , రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులలో కనీసం స్పందన లేదని పలు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఫోనుటూరు గ్రామస్తులు పిర్యాదు మేరకు తహసీల్దార్ వై జోగారావు , సబ్ ఇన్స్పెక్టర్ కే వెంకటేష్ త్రావ్వకాలు జరుపు తున్న ప్రాంతాలను పరిశీలించారు. వంశధార కరకట్ట ను భారీ ఎత్తున గండి కొట్టినా నీరుపారుదల శాఖ అధికారులు పట్టించు కోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇసుక బకాసురులు త్రావ్వకాలను అధికారులు అడ్డుకోలేక పోతున్నారంటే ఎంత స్థాయిలో త్రావ్వకాలు జరుగుతున్నాయో అర్ధం చేసుకోవచ్చు. ఫోనుటూరు దగ్గర ఇసుక త్రవ్వకాలలో అధికార పార్టీ నేతలు హస్తం ఉందన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి.

# కళాపీఠం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం



**హిరమండలం, జనవరి 21, మేజర్‌న్యూస్:** కళలు సమాజానికి ప్రతిబింభాలని వాటిని కాపాడుకోవడం మన అందరి భాధ్యతని, కళాపీఠం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శమని శ్రీకాకుళం సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని అన్నారు. హిరమండలం సుభలయ ఆరర్ కాలనీ, మార్కెట్ కమిటీ హాల్ నందు నిర్వహించిన చీమకుర్తి నాగేశ్వరరావు కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరాణిక పద్య నాటక పోటీల్లో ముఖ్య అతిధిగా సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, భవాని పాల్గొన్నారు. ముందుగా చీమకుర్తి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్థుతం అంతరించిపోతున్న నాటక రంగాన్ని బ్రతికించేందుకు చీమకుర్తి నాగేశ్వరరావు కళాపీఠం చేస్తున్న నాటక పోటీలు అందరికీ ఆదర్శమన్నారు. కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ వేదికలు కల్పించడం అభినందనీయమని కొనియాడారు. అలాగే చీమకుర్తి కళా పీఠం అధ్యక్షులు లింగమూర్తి మాట్లాడుతూ ఈ పాతపట్నం నియోజకవర్గంలో కోరికాన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. సుడా చైర్మన్ రవికుమార్, జనసేన నాయకురాలు భవాని ఆధ్వర్యంలో మాలాంటి కళాపీఠం గ్రూపు సభ్యులకు వారికి తోచిన సహాయ సహకారాలు అందజేసినందుకు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం రవికుమార్ భవాని లను ఘనంగా కాలా పీఠం సభ్యులు పుష్పగుచ్చాలు, సాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి రామక్రిష్ణ, చీమకుర్తి కళాపీఠం అధ్యక్షులు ఎ.లింగమూర్తి,పలువురు ఎంపీటీసిలు,సర్పంచ్ లు, నాటక బృంద కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




# దిబ్బల మరువాడ బీచ్ రోడ్ కు విద్యుత్ లైన్



**సంతబొమ్మాలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మురువాడ పంచాయతీ పరిధిలోని దిబ్బలమారవాడ బీచ్ నుంచి శ్రీ మంకినమ్మ తల్లి గుడి వరకు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి, ఎల్‌టీ కేబుల్ లైన్ పనులను తాజాగా పూర్తిచేశారు. స్థానికులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను మురువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు దృష్టికి తీసుకెళ్లగా, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్లి వివరించారు. మంత్రి ఆదేశాలతో మండల విద్యుత్ శాఖ ఏఈ శశిభూషణ్ రావు కొత్తగా విద్యుత్ లైన్ వేసేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేసి, సిబ్బందిచే పనులు చేపట్టించారు. దీంతో బీచ్ నుంచి ఆలయం వరకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ విద్యుత్ సౌకర్యాలతో భక్తులు, స్థానిక ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ గంట లోకేష్, మేఘవరం నీటి సంఘం ఉపాధ్యక్షులు మేరుగు నూకయ్య, మాజీ సర్పంచ్ సూరాడ కోర్లయ్య గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**- జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**శ్రీకాకుళం, జనవరి 21, మేజర్‌న్యూస్:** సమాజంలో స్త్రీ, పురుష సమానత్వం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ అమలుపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో లింగ నిష్పత్తిని మెరుగుపరచడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. స్కానింగ్ సెంటర్లు కేవలం వైద్య అవసరాలకే పరిమితం కావాలని, లింగ నిర్ధారణకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు తనిఖీ నివేదికలను సమర్పించాలని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్ల యజమానులు ఫామ్-ఎఫ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, రికార్డుల నిర్వహణలో ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్?లో ఈ చట్టం గురించిన సమాచారాన్ని ప్రదర్శించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అనిత, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మేరీ కేథరిన్ న్, డి సి హెచ్ ఎస్ కళ్యాణ బాబు, ఎన్ జి ఒ మంత్రి వెంకటస్వామి, వివిధ పి హెచ్ సి ల వైద్యాధికారులు ,జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.




## కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రత వారోత్సవాల లో భాగంగా కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ను ఆర్టీసీ డిఎం మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.వేణుగోపాల రావు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో ఆర్టీసీ కార్మికులు, శ్రీ కోట దుర్గ మోటార్ యూనియన్ కార్మికులకు ఉచిత వైద్యం అందించారు. ఈ వైద్య శిబిరం లో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ రమేష్‌లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడమే పీజీఆర్ఎస్ ప్రధాన లక్ష్యం

**– పాచిపెంటలో ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ – 134 మంది అర్జీదారుల నుంచి వినతుల స్వీకరణ**



**పాచిపెంట, జనవరి 21, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించడమే పీజీఆర్ఎస్ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ హితవు పలికారు. బుధవారం పాచిపెంట ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 134 మంది అర్జీ దారులు తమ వినతులను అందజేయగా, జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలితో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని, కేవలం నివేదికల కోసం కాకుండా అర్జీ దారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరించాలని, గడువు దాటిన అర్జీలు ఉండకూడదని హెచ్చరించారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయి అధికారులు మరియు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, మండల తహశీల్దార్, ఎంపీడీఓ, ఇతర శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## చినగుడబలో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమం



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన గుడబ గ్రామ పంచాయతీలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. అదే విధంగా పరిసరాలు పరిశుభ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడిలి దుర్గాప్రసాద్, గ్రామ పంచా యతీ కార్యదర్శి తిరుపతి భాస్కర రావు ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. చినగుడబ గ్రామ పంచా యతీలో చేపడుతున్న పారిశుద్ధ్యం పనులను మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లితో పాటు డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాల రావులు బుధవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య మెరుగుపరిచేందుకు తగు చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావుకు సూచించారు.గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించడంతో పాటు చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామ పంచాయతీ సర్పంచ్ దుర్గాప్రసాద్ తెలిపారు.ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ,ఫినాయిలు వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించడం జరిగిందని పేర్కొన్నా రు.గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతున్నా మని గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు తెలిపారు. గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని కార్యదర్శి భాస్కరరావు స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీలో ని ఆయా వీధులలో ఎక్కడ చెత్త లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందని వెల్ల డించారు.రక్షిత మంచినీటి పథకాలు మరియు మంచినీటి బోరు బావులు సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరిగిందన్నారు.దోమల నివారణకు కాలువల్లో ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతోందని పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు పేర్కొన్నారు.

## భూముల రీ సర్వేలో తప్పిదాలు జరగకుండా చూడాలి : జిల్లా సర్వే అధికారి ఎం.శ్రీనివాస్ వెల్లడి



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రస్తుతం జరుగు తున్న భూముల రీ సర్వేలో తప్పి దాలు జరగకుండా చూడాలని పార్వతీపురం మన్యం జిల్లా సర్వే శాఖ అధికారి ఎం.శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస, కొత్తపల్లి గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమమును బుధవారం మండల సర్వేయర్ మల్లేడ వెంకట రమణతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రీ సర్వే జరుగుతున్న విధానాన్ని రైతులకు క్లుప్తంగా వివరించారు.అదే విధంగా రైతులు సహకరించి మీ భూమి హద్దులను సర్వే జరుగుతు న్నప్పుడు గ్రామ సర్వేయర్ లకు చెప్పి నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా సర్వే అధికారి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రీసర్వే పూర్త యిన గ్రామాల వివరాలను గ్రామ సచివాలయాలకు సంబంధించిన సర్వేయర్ లు నమోదు చేయాలన్నా రు. ఈ రీ సర్వే 100 ఏళ్ల తర్వాత డిజిటల్ టెక్నాలజీ తో అనుసంధా నం అయిన రోవర్స్‌తో భూమి హద్దులని జియో కోఆర్డినేటర్స్ తీసుకుని కొలతలు నిర్ధారించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూముల రీసర్వే కార్యక్రమానికి రైతులు సర్వే సిబ్బంది పరస్పర అవగాహనతో పూర్తిగా పూర్తిస్థాయి లో సర్వే చేయాలని సూచించారు. అదే విధంగా రెవిన్యూ రికార్డులు క్షేత్ర స్థాయిలో సక్రమంగా ఉన్నట్లయితే తప్పిదాలు జరగడానికి అవకాశాలు ఉండవని వెల్లడించారు.ఈకార్య క్రమంలో మండల సర్వేయర్ మల్లేడ వెంకటరమణ, గ్రామ రెవెన్యూ అధికారి అల్లువాడ బుచ్చిబాబు, గ్రామ సచివాలయ సర్వేయర్లు వెంకటేష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**– సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు**



**సీతానగరం, జనవరి 21 మేజర్ న్యూస్ :** పాత ఉపాధిహామీ చట్టాన్ని అమలు చేయాలని.విబి రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ ప్రచారంలో భాగంగా అప్పయ్య పేట, నిడగల్లు,ఇప్పలవలస, గుచ్చిమి, పాపమ్మ వలస, నిడగల్లు, బూర్జ గ్రామాల్లో ఉపాధి హామీ వేతన్దారులకు అవగాహన కల్పిస్తూ ప్రచారం కొనసాగించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ 2006 సంవత్సరం లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను వామపక్షాల ఒత్తిడి తో తీసుకు వచ్చారని ఈ చట్టం లో పని హక్కు గ్యారెంటీ ఉందని, రాష్ట్ర ప్రభుత్వాలు కు 10/ శాతం నిధులు నుండి 40/ శాతం కు పెంచారని, ఇది రాష్ట్రాల పైన బారం పడుతుందని, కూలీలు కు పని కల్పించడానికి బారం అవుతుందని అన్నారు, మహాత్ముడు గాంధీ పేరు తిసివేయడం అంటే దేశ ప్రజలు ను అవమానించడమేనని , కొత్తగా తీసుకు వచ్చిన చట్టం లో ఫేస్ యాప్ పెట్టారని, రెండు పూటలా పని పెట్టారని, మెట్ లు కు ప్రోత్సాహం తీసివేశారని, టెంట్లు, మెడికల్ కిట్లు, ఇతర సదుపాయాలు తీసివేసారని, భవిష్యత్‌లో పేదలకు కడుపునిండా తిండి దొరికే ఉపాధి హామీ చట్టం ను ఎత్తివేయాడాని వేసిన కుట్ర అని అన్నారు, వెంటనే కొత్త ఉపాధి పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను అమలు చేసి సంవత్సరానికి 200 పని దినాలు పెంచాలని, రోజు కూలీ 600/ రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో నక్క త్రినాధ్, రాయిపల్లి భాస్కరరావు,యన్, అప్పారావు, గొర్లి ధనంజయ్, నక్క పద్మ, నక్క అమ్మడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దూరు–బివిపురం రహదారికి మహర్దశ



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు బురద వెంకటాపురం రహదారికి మోక్షము కలిగింది. ఈమేరకు పెద్దూరు గ్రామం నుంచి బురద వెంకటాపురం గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిమిత్తం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఇచ్చిన మాట ప్రకారం 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని మండల తెలుగు యువత అధ్య క్షులు బొత్స జగదీష్ తెలిపారు. పెద్దూరు గ్రామం నుంచి బురద వెంకటాపురం గ్రామానికి వెళ్లే దాదాపు మూడు కిలో మీటర్లు మేర రహదారి పూర్తి స్థాయిలో మరమ్మ తులకు గురవడంతో రహదారి మీదుగా ప్రయాణించే వాహన చోదకులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయమును గడిచిన కొద్ది నెలల క్రితం మండల తెలుగు యువత అధ్యక్షులు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు తారు రోడ్డు రహదారి నిర్మాణం నిమిత్తం 2 కోట్ల 50 లక్షల రూపాయలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయడం జరిగిందని మండల తెలుగు యువత అధ్యక్షులు జగదీష్ తెలిపారు. పెద్దూరు గ్రామం నుంచి బురద వెంకటాపురం గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణ నిమిత్తం 2 కోట్ల 50 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయడంతో వాహన చోదలకులకు,ప్రజలకు ఇబ్బందులు తొల గనున్నాయని పేర్కొన్నారు.

## జాయింట్ ఎల్పీఎంలు విడదీత



**రామభద్రపురం, జనవరి 21 (మేజర్ న్యూస్) :** మండలంలోని గతంలో జరిగిన రీసర్వే కారణంగా వచ్చిన ఫిర్యాదుల మేరకు జాయింట్ ఎల్పీఎంలు విడదీస్తున్నామని తహసీల్దార్ అజురఫీజాన్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. పాత డాక్యుమెంట్లు పట కొని వీఆర్వోలను, విలేజ్ సర్వేయర్లను కలవాలని సూచించారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు ఉంటే సిరిదిద్దడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు, వీఎస్లకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

## సారికలో మార్చి 10వ తేదీలోగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



**విజయనగరం, జనవరి 21:** గొల్లలపేట పంచాయతీ పరిధిలోని సారిక రెవిన్యూ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్, సచివాలయం సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పట్టాదారు పాసు పుస్తకాల కేవైసీ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా ఇద్దరు లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి లబ్ధిదారులతో నేరుగా చర్చించి, పట్టాదారు పాసు పుస్తకాల నమూనా ప్రతులను వారి వివరాలతో సరిపోల్చి పరిశీలించారు. రైతుల భూ వివరాలు, వ్యక్తిగత సమాచారం సరిగా నమోదయ్యాయా లేదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టాదారు పాసు పుస్తకాల కేవైసీ ప్రక్రియలో గుర్తించిన తప్పులను సవరణ చేసిన అనంతరం, మార్చి 10వ తేదీలోగా పట్టాదారుపాసు పుస్తకాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల సంతృప్తే లక్ష్యంగా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఆర్డీవో డి.కీర్తి, తాసిల్దార్ కూర్మనాథ్, సచివాలయ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, జనవరి 21, మేజర్ న్యూస్ :** బాడంగి పీఎంశ్రీ జడ్పీ పాఠశాలలోని దివ్యాంగుల వనరుల కేంద్రంలో బుధవారం ఫిజియోథెరపిస్ట్ జి. అజయ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిజియోథెరపీ అవసరం ఉన్న 18 ఏళ్ల లోపు పిల్లలకు ఉచితంగా ఈ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో బొబ్బిలి భవిత కేంద్రంలో ప్రతి సోమవారం, రామభద్రపురం భవిత కేంద్రంలో ప్రతి మంగళవారం, బాడంగి భవిత కేంద్రంలో ప్రతి బుధవారం, తెర్లాం భవిత కేంద్రంలో ప్రతి గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్?ఎం దత్తి సత్యన్నారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, ఐఈఆర్పీలు గండి సరిత, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయం

### – విజయనగరం వైఎస్సార్ సీపీ సమావేశంలో బొత్స



**విజయనగరం, జనవరి 21, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశంలో శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చంద్రబాబు ప్రభుత్వాన్ని అవినీతి ఆరోపణలతో కటువు గా విమర్శించారు. "ఏ కార్యాలయంలోకి వెళ్తే అధికారులు ముఖాలు చూడట్లేదు, జేబులు చూస్తున్నారు" అని అన్నారు. దీన్ని అరికట్టకపోతే ప్రజలు ఇబ్బంది పడతారని, ప్రజల పక్షం నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత వైసీపీ శ్రేణులు క్రియాశీలకంగా ఉన్నాయని పేర్కొన్న బొత్స, మండల కమిటీలు, గ్రామ స్థాయి కమిటీల పూర్తి చేయాలని, పరిశీలకుల పర్యవేక్షణలో త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఏ పార్టీకైనా సంస్థాగత నిర్మాణం అవసరం. గెలుపు–ఓటములు సహజం, కానీ ఓటమి కారణాలు లోతుగా అర్థం చేసుకుని కష్టపడాలని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నాయకులు వ్యవస్థీకృతంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించి, కేంద్ర అధికారులకు లేఖ రాశానని తెలిపారు. మీడియా బాధ్యతా రహితంగా ఉందని విమర్శించారు.

గత 20 నెలల్లో వృద్ధులు,వితంతువులకు కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, తమ పాలనలో ప్రతి ఆరు నెలలకు కొత్త పెన్షన్లు జోడించామని పేర్కొన్నారు. 2024 జనవరి నుంచి మండల స్థాయిలో అర్హులైన వారిని గుర్తించి కార్యక్రమం చేయాలని సూచించారు. పల్నాడులో 200 కుటుంబాల ఊరు బహిష్కరణ, టీడీపీ గుండాల హత్యలు, పోలీసుల అతిగా పద్ధతులు వంటి సంఘటనలు రాష్ట్రంలో దుష్ట పాలనకు నిదర్శనమని, పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని పాలన జరుగుతోందని ఆరోపించారు. అధికారం శాశ్వతం కాదు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దుర్మార్గాలు చేయకండని హెచ్చరించారు. మే లేదా జూలైలో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని, అందరినీ సమానంగా చూసి, పార్టీ అంకిత భావం ఉన్నవారిని ఎన్నుకోవాలని సలహా ఇచ్చారు. మార్చి నుంచి నియోజకవర్గ స్థాయి వారానికొక సమావేశాలు పెట్టుకుందామని, త్వరలో జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారని ప్రకటించారు.

## వైఎస్ఆర్‌సీపీ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా ప్రదీప్ నాయుడు, సిరమ్మ దంపతులు



**విజయనగరం టౌన్, జనవరి 21, మేజర్ న్యూస్ :** నగరం పూల్ బాగ్ రోడ్డు జగన్నాథ్ ఫంక్షన్ హాల్ బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంతో కోలాహలంగా మారింది. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వారసులు – నెల్లిమర్ల వైఎసచవతీతీచర్ సీపీ యువజన అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరమ్మ దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమావేశానికి చేరుకున్న ఈ దంపతులు మొదట దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తర్వాత పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఉత్సాహపరిచారు. చిన్న శ్రీను అల్లుడు, కుమార్తె పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడంపై కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. యువతను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి చూపుతున్న వారి చొరవ సమావేశంలో చర్చనీయాంశమైంది. ఈ దంపతుల రాకతో ప్రాంగణంలో నూతన ఉత్సాహం కనిపించింది. వచ్చే ఎన్నికల దిశగా పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేసే ఈ కీలక భేటీలో ప్రదీప్ నాయుడు, సిరమ్మల భాగస్వామ్యం యువత పాత్రను చాటిచెప్పింది.

# అరుదైన బొప్పాయి చెట్టు.. 5 కిలోల ఫలాలు కాపు

### – ఆరుతడి పంటలతో భలే సాగు



**తెర్లాం జనవరి 21 మేజర్ న్యూస్ :** ఆరుతడి పంటలపై రైతుల దృష్టి సారిస్తే అధిక ఎరువుల వాడకం తగ్గించాలని రైతులకు మండల వ్యవసాయ అధికారులు ఎన్నో రకాల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మండల పరిధిలోని పాములవలస గ్రామ రైతు అమరపు గణపతి తన సొంత పోలములో బొప్పాయి విత్తనాలను నాటాడు. గుంటూరు నుంచి విత్తనాల తెప్పించి. ఒక్కొక్క విత్తనం 20 రూపాయలు వంతున కొనుగోలు చేసి శాంపిల కోసం 20 సెంట్లు భూమిలో 40 విత్తనాలు నాటాడు. వేసిన విత్తనం మొక్కగా మొలిచి నాలుగు అడుగులు పొడుగు పెరిగి ఒక్కొక్క చెట్టుకు పదుల సంఖ్యలో ఫలాలు కాయడం విశేషం. ఒక్కొక్క ఫలం మూడు కిలోల నుంచి 5 కిలోల వరకు కాపు కాసి ఆ రైతుకు వేల రూపాయల ఆదాయాన్ని చవిచూపింది. మండల వ్యవసాయ అధికారులు సూచనల మేరకు ఆ రుతడి పంటలలో భాగంగా బొప్పాసి చెట్లు వేసి సేంద్రీయ ఎరువులు వాడకం పైన దృష్టి సారిస్తే దిగుబడి ఎలా ఉంటుందన్న ఆలోచనతో మొక్కలు నాటినట్టు రైతు తన మాటల ద్వారా తెలియజేశాడు. వేసిన విత్తనానికి సుమారు మూడు నెలలు అప్పుడప్పుడు నీరు కట్టి గొప్పతవ్వి వాటిని బాగు చేశాడు. అందులోను అంతర పంటల కింద టమోటా మొక్కల నాటి వాటి ఫలాలను కూడా పొందుతూ వస్తున్నాడు. వారానికి 100 నుంచి 200 వరకు ఫలాలను కోసి సమీప రాజా మార్కెట్కు తరలించి తగిన ఆదాయాన్ని పొందుతున్నానని ఆ రైతు తమ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. తొలిత శాంపిల్ గా 20 సెంట్లు వేశానని వచ్చే ఏడాది ఎకరా విస్తీర్ణంలో విత్తనాలు నాటి 30 మొక్కలను పెంచి ఫలాలను అందుకోవాలని తమాషా భావాన్ని వ్యక్తం చేశాడు . ఈ విధంగా ప్రతి గ్రామంలో రైతులు హార్టికల్చర్ పంటలపై దృష్టి సారించి అధిక ఆదాయాన్ని పొందాలని ఆకాంక్షతో ఆరుతడి పంటలపై దృష్టి సారిస్తే మంచిదని అధికారులు తమ సూచనలను తెలియజేశారు.

## సఖి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి : సిడిపివో రాజ్యలక్ష్మి



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** హింసకు గురైన మహిళలకు ప్రభుత్వము సఖి కేంద్రాల ద్వారా అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసు కోవాలని ఐసిడిఎస్ పిఓ రాజ్యలక్ష్మి తెలిపారు. మండలంలో మరడాం జడ్పీ ఉన్నత పాఠశాలలో వన్ స్టాప్ సెంటర్ నిర్వాహకులు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఈమె మాట్లాడారు. కులం, మతం, వయసుకు, సంబంధం లేకుండా మహిళలకు మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మానసిక సహాయం, వసతి, పోలీస్ సహాయం వంటి సేవలను ఒకే చోట అందించి సఖి కేంద్రాల ద్వారా రక్షణ కల్పించడం ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచిం చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల, కేస్ ఉమెన్ అనిత, పారామెడికల్ పెర్సన్ పి నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు, పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు.

# నాగూరులో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

– సర్పంచ్ కేతిరెడ్డి శిరీష ఆధ్వర్యంలో పూడికలు తొలగింపు – పెద్ద ఎత్తున పూడిక తీత పనులు : సర్పంచ్ కేతిరెడ్డి శిరీష

– వ్యాధులు ప్రబలకుండా పారి శుధ్యం మెరుగుకు చర్యలు : సర్పంచ్ శిరీష





**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ :** ప్రస్తుత సీజన్‌లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా మండల పరిధిలోని నాగూరు గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున పారిశుధ్యం పనులు చేపడుతున్నారు. ఈమేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావుల ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగు పరిచే పనులు జరుగుతున్నాయి. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా జెసిబి యంత్రంతో కాలువల్లో పూడికలు తొలగించడంతో పాటు గ్రామ శివారున రహదారికి ఇరువైపులా వున్న తుప్పలు, డొంకలు తొలగించడంతో పాటు కాలువల్లో ఎక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కేతిరెడ్డి శిరీష,పంచా యతీ కార్యదర్శి ఆర్.సంధ్యలు వెల్లడించారు. గ్రామంలోని ఆయా వీధులలోని పక్కా కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఈమేరకు గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం ట్రాక్టర్లతో గ్రామ శివారు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడిక లు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామ పంచా యతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామ న్నారు. పూడికలు తొలగించిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిల్ వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో మంచినీటి బోరు బావులు, రక్షిత మంచినీటి పథకాల సమీపంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని కాలువలోకి మళ్లించడం జరిగిందని సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, కార్యదర్శి ఆర్.సంధ్యలు తెలిపారు.

## ఈనెల 25న మహా భాగవత సప్తహ కార్యక్రమం

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామ్మో హనరావు మాస్టారు ఆశీస్సులతో సప్తహ భాగవతం మరియు పారాయణ కార్యక్రమం



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ :** పాలకొండలోని నాగవంశపు వీధిలోని శ్రీసీతా రామచంద్రమూర్తి ఆలయంలో శ్రీరామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మహా భాగవత సప్తహము మరియు పారా యణం కార్యక్రమమును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శ్రీమహా భాగవత సప్తాహ పారాయ ణ కార్యక్రమం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మరియు భగవద్గీత ఉపాసకు లు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారు సంపూర్ణ ఆశీస్సుల తో జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహా భాగవత సప్తాహ పారాయణం కార్యక్రమము ను విశాఖపట్నంకు చెందిన గాయత్రీ ఉపాసకులు బ్రహ్మశ్రీ శంభాన హేమ సుందరాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈమేరకు ఈనెల 25వ తేదీ ఆదివారం నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజు భాగవ తోత్తములచే భాగవత సప్త పారా యణ కార్యక్రమం జరుగుతుంది. 25వ తేదీ ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకముతో భాగవత సప్తాహం కార్యక్రమం ప్రారంభమవు తుంది. ప్రతిరోజు మధ్యాహ్నము మరియు సాయంకాలం పాలకొండకు చెందిన భగవద్గీత ఉపాసకులు జడ్డు జగ్గారావు, శ్రీసత్య సాయి ప్రతినిధి ఎన్ వి రమణ, మజ్జి శంకర్రావులచే ఆధ్యాత్మిక ప్రవచనములు ప్రవచించ నున్నారు. నేటి కలియుగములో ధర్మము నశిస్తున్న తరుణంలో సప్తాహ భాగవత పారాయణం శ్రవణమువలన ప్రజలందరిలో సద్బుద్ధి, కృష్ణభక్తి,ముక్తి లభిస్తుందని అలాగే ధర్మ పరిరక్షణ సుగమం అవు తుందనే సదుద్దేశంతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్ట డం జరుగుతోందని ప్రముఖ ఆధ్యా త్మికవేత్త మరియు భగవద్గీత ఉపాస కులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మో హనరావు మాస్టారు తెలిపారు.

# కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయంటు పిజిఆర్ఎస్‌లో వినతి

– లోతుగా దర్యాప్తు చేయాలంటూ మృతుడి తల్లి జ్యోతి పిజిఆరచవతీతీచస్ లో విన్నపం – దర్యాప్తు నిర్వహించాలంటూ ఏఎస్‌పి ఆదేశం

– శంబర సినిమానోత్సవం సూర్యాస్తమయం లోపు నిర్వహించాలి – సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

– అర్జీలను అధికారులు కంప్యూటర్లలో మూసి వేయరాదు – కారణం లేకుండా అర్జీలను పెండింగ్లో ఉంచరాదు

– అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి – మక్కువ ప్రత్యేక పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్, ఎన్.ప్రభాకర రెడ్డి

– పీజీఆర్ఎస్‌లో 83 వినతుల స్వీకరణ







**మక్కువ, జనవరి 21,(మేజర్ న్యూస్) :** తన కుమారుడు ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు చిత్రీకరించారని అనుమానాలు మాకు ఉన్నాయి. తన కుమారుడు మృతి పై లోతుగా దర్యాప్తు నిర్వహించి , తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన డోల మధు తల్లి డోల జ్యోతి, మృతుని సోదరి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మక్కువలో నిర్వహించిన ప్రత్యేక పిజిఆరచవతీతీచస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ సదరు దళిత మహిళ ఫిర్యాదును అక్కడే ఉన్న ఏఎస్పి వంగనపూడి మనీషా రెడ్డికి అండర్స్ చేశారు. దీనిపై ఏ ఎస్ పి జోక్యం చేసుకొని, బాధితుల ఫిర్యాదు మేరకు డోలు మధు మృతిపై లోతుగా దర్యాప్తు నిర్వహించాలని సాలూరు రూరల్ రామకృష్ణకు ఆదేశించారు. దీనికి సంబంధించి సిసి ఫుటేజ్ లను పరిశీలించి దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. మక్కువలో నిర్వహించిన ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్, ఎం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్టమైన సినిమానోత్సవాన్ని సూర్య అస్తమయం లోపు ముగించాలని ఆదేశించారు. అన్ని ప్రదేశాల్లో సిరిమానును ఆపకుండా, నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే నిలుపుదల చేయాలని సూచించారు. జాతరను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఎవరైనా చెత్త వేస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని జరిమాన విధించాలని ఆదేశించారు. జాతరకు ప్రభుత్వం 50 లక్షల రూపాయలు మంజూరైనట్టు ఆయన విలేకరులకు తెలిపారు. ఇప్పటికే 20 లక్షల రూపాయలు మంజూరైనట్టు వివరించారు. మిగిలి నిధులు బిల్లులు సమర్పించిన పిదప మంజూరు చేపడతాయని తెలిపారు. మండలంలో షెడ్యూల్డ్ గ్రామమైన బీరమాసి గిరిశిఖర గ్రామానికి రోడ్డుతో పాటు రక్షిత మంచినీటి పథకం మంజూరు చేసినట్టు కలెక్టర్ వెల్లడించారు. సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పి జి ఆర్ ఎస్ లో ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీకీ పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో అర్జీదారుల సంతృప్తి పొందే విధంగా అధికారులు పని చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిజిఆరచవతీతీచస్ అందిన అర్జీలను కేవలం కంప్యూటర్లలో క్లోజ్ చేయకుండా, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి , అర్జీ దారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చేయాలని సూచించారు. అర్జీ దారుడు సమర్పించిన వినతులను నిర్దిష్ట కాల పరిమితులోపు పరిష్కరించాలని , కారణం లేకుండా ఏ అర్జీని పెండింగ్లో ఉంచరాదని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి, అర్జీలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, సి యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్, ఆర్ వైశాలి , ఏ ఎస్ పి , వంగనపూడి మనీషా రెడ్డి లతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఇందులో భాగంగా 83 మంది అర్జీదారుల వివిధ సమస్యలపై ఘనతలు సమర్పించారు. వినతులను స్వీకరించి , సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ , సి యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ , ఆర్ వైశాలి, ఏ ఎస్ పి, వంగనపూడి మనీషా రెడ్డి , మక్కు మండల పరిషత్ అధికారి అర్జున్ రావు, తహశీల్దార్, కే భరత్ కుమార్ తో పాటు వివిధ శాఖలకు అధికారులతో పాటు అర్జీదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## చిలకాం రహదారికి నిధులు మంజూరుతో... ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు హర్షం

**ఎమ్మెల్యే జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపిటిసి సత్తిబాబు**

**ప్రజలకు తొలగనున్న ఇబ్బందులు...సత్తిబాబు**



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ :** కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఇచ్చిన మాట ప్రకారం చిలకాం రహదారి అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూ రు చేయడం పట్ల అరుకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్య లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ద్వారపురెడ్డి గౌరమ్మలు హర్షం వ్యక్తం చేశారు.పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి చిలకాం గ్రామానికి వెళ్లే దాదాపు కిలోమీటరు మేర రహదారి పూర్తి స్థాయిలో మరమ్మతులకు గురవడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్న విషయమును గడిచిన కొద్ది నెలల క్రితం అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ.(సత్తి బాబు) కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లారు.ఈమేరకు తారు రోడ్డు రహదారి నిర్మాణం నిమిత్తం నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయడం జరిగిం దని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) తెలిపారు. పార్వతిపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి చిలకాం గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణ నిమిత్తం 96 లక్షల రూపా యలు నిధులు మంజూరు చేయడం తో చిలకాం గ్రామస్తులకు ఇబ్బందు లు తొల గనున్నాయని పేర్కొన్నా రు.ఈసందర్భంగా రహదారి అభి వృద్ధి నిమిత్తం నిధులు మంజూరు చేయడంతో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ జగదీశ్వరికి అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు), మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు కృతజ్ఞతలు తెలిపారు.

## భీమవరం సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, జనవరి 21, మేజర్ న్యూస్ :** మండలం లోని భీమవరం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ బుధవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా సచివాలయ సిబ్బంది అటెండెన్స్‌తో పాటు వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఇంటింటికి వెళ్లి సమగ్రంగా వెరిఫికేషన్ చేయాలని సిబ్బందికి సూచిస్తూ ఆయన కూడా ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అటెండెన్స్ తప్పనిసరిగా మార్క్ చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. అలాగే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మొత్తం 857 హౌస్ హోల్డ్స్‌కుగాను 277 హౌస్ హోల్డ్స్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన సర్వేను కూడా త్వరితగతిన, తప్పులు లేకుండా పూర్తిచేయాలని సిబ్బందిని ఎంపీడీవో ఆదేశించారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**బాడంగి, జనవరి 21,మేజర్ న్యూస్ :** మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని, వాటిని సేవించి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు అన్నారు.మంగళవారం రాత్రి బాడంగి మండలం ఆకులకట్ట గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, శక్తి యాప్ వినియోగం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు పాటించాల్సిన ప్రవర్తనా నియమాలు, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా చట్టాలపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో బాడంగి ఎస్సై జె. తారకేశ్వరరావు పాల్గొని ప్రజలను చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

# రేపు ఎస్‌విఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళ

**పూసపాటిరేగ, జనవరి 21, మేజర్ న్యూస్ :** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గస్థాయి జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు తెలిపారు. యువతకు ఉద్యోగ కల్పన కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా అనేక కంపెనీలతో మాట్లాడి పనిచేస్తున్నట్లు బంగార్రాజు స్పష్టం చేశారు. అందులో భాగంగా నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించిన కొని పూసపాటి రేగ ఎస్వీఎసచవతీతీచర్ డిగ్రీ కళాశాలలో వివిధ ప్రైవేట్ పరిశ్రమలకు చెందిన నిర్వాహకులతో జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని బంగారు రాజు స్పష్టం చేశారు.




# ఎమ్మార్ అగ్రహారంలో పశు వైద్య శిబిరం



**తెర్లాం జనవరి 21 మేజర్ న్యూస్ :** పశు వైద్య శిబిరంలో భాగంగా బుధవారం ఎమ్మార్ అగ్రహారం జన్ని వలస గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.. మండల పశు వైద్య అధికారి డాక్టర్ జై నరేంద్ర కుమార్ డాక్టర్ ఈ . అరుణ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేయగా 278 పశువులకు సాధారణ చికిత్సలు 34 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు 15 పశువులకు కృత్రిమ గర్భ ధారణ 27 పశువులకు చూడు తనిఖీలు మరియు పెద్ద పశు వులకు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. అదే విధంగా కోళ్లకు టీకాలు వేయగా వేగా ఈ కార్యక్రమంలో మొత్తం 120 మంది పాడి రైతులు లబ్ధి పొందారు కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు లొట్టి వెంకట్రావు బోడెల విజయబాబు మాజీ ఏఎంసీ చైర్మన్ భూమి శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ బోర్డుల సింహాచలం పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన



**చీపురుపల్లి జనవరి 21 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్సై ఎల్.దామోదర్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు చట్టాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

పాఠశాలలో పనిచేస్తున్న 40 మంది ఉపాధ్యాయులకు చట్టాల్లో పలు అంశాలను ఆయన వివరించారు. దీనిలో భాగంగా విద్యార్థుల పట్ల ఎలా వ్యవహరించాలి మంచి స్పర్శ, చెడు స్పర్శ, ఫోక్సోపో చట్టంపై పలు సూచనలతో వివరించారు. ఇటీవల కాలంలో ఎవరెవరు మీద ఇటువంటి కేసులు నమోదు అయ్యాయనే వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం ఎలా మెలగాలి అనేది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.బూసి నాయుడు, ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమాజంలో సత్ ప్రవర్తన కలిగి ఉంటేనే అన్ని జయించవచ్చు ఎస్ఐ నారాయణ రావు



**గుర్ల,జనవరి 21, మేజర్ న్యూస్ :** సమాజంలో సత్ ప్రవర్తన కలిగి ఉంటే అన్ని రంగాలలో అపజయాలు ఉండవని గుర్ల ఎస్సై నారాయణరావు పేర్కొన్నారు. బుధవారం కొండ గండ్రెడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాను.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులుకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నిబంధనలు తదితర వాటిపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అంతేకాకుండా వ్యక్తిగత భద్రత, చట్టపరమైన రక్షణ, సమాజంలో బాధ్యతా యుత ప్రవర్తన, అలాగే ట్రాఫిక్ నియమాల ముల్లంగిస్తే జరిగిన నష్టాన్ని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ భద్రతపై చైతన్యం పెంపొందించుకోవడం అవసరమ న్నారు. చట్టాలపై స్పష్టమైన అవగా హన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవిందు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశుభీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏడి చంద్రశేఖర రావు

**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** పాడి రైతుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధ శాఖ ఏడి చంద్రశేఖర రావు సూచించారు. మండలంలో బుధవారం గడసాం,గదబవలస, గ్రామాల్లో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఈయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ పశువైద్య శిబిరాల్లో గర్భ కోసం వ్యాధుల చికిత్స, నట్టల నివారణ మందులు పంపిణీ, ఉచిత టీకాలు మరియు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రాయితీపై పశువులకు ఎద ఇంజక్షన్లు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 85 శాతం రాయితీపై పశు బీమా పథకాన్ని అందించడం జరుగుతుందని, ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక పశు వైద్య శిబిరాల్లో బీమా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అవినాష్, ఆయా గ్రామాల నాయకులు, మజ్జి మహేష్,తవిటి నాయుడు, అప్పలనాయుడు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి



**చీపురుపల్లి జనవరి 21 మేజర్ న్యూస్ :** బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని చీపురుపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ పి.నాగమణి కోరారు. బుధవారం పట్టణంలోని జి అగ్రహారం, శివాలయం వీధి, బైబిల్ మిషన్ చర్చ్, కస్పా వీధి, పాత బస్టాండ్, రామ మందిరాలు, మసీదుల వద్ద సంబంధిత మత పెద్దలతో చర్చలు జరిపి బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి జరపాలని కోరారు. బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన లక్ష్యంగా చేసుకొని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బాల్య వివాహ విముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రచారాల నిర్వహిస్తున్నామని ఆమె వివరించారు. బాల్య వివాహాల కారణంగా జరిగే నష్టాలను స్థానికులకు వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పి శశికళ, కార్యకర్తలు బి రాము, రోజా తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు



**నెల్లిమర్ల, జనవరి 21, మేజర్ న్యూస్ :** వేణుగోపాలపురం ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో సంస్కృతి, సంప్రదాయాలను అర్థం పట్టేవిధంగా ఉమ్మడి విజయనగరం జిల్లా రంగోత్సవ్ సంబరాలు బుధవారం వేడుకగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె రామకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోత్సవ్ వేడుకలకు వైస్ ప్రిన్సిపాల్ డి.అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. రంగోత్సవ వేడుకలు పండగ వాతావరణంలో బాల కళాకారులు, గైడ్ టీచర్ల సందడితో ఆరంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా డీఈఓ మాణిక్యం నాయుడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రంగోత్సవ వేడుకలు మన తెలుగు వారి ఆచార, వ్యవహారాలకు ప్రతిరూపమని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను తరతరాలకు అందించడం ఆనందదాయకమని చెప్పారు.

కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా మాతా రామకృష్ణ, ఎల్ రామకృష్ణా రావు, బి.శంకరరావు వ్యవహరించారు. డ్రాయింగ్ పోటీలలో బొండపల్లి మండలం ఒంపిల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని వి జయశ్రీ ప్రథమ స్థానం, నెల్లిమర్ల మండలం కొండగుంపాం ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎల్ సోని ద్వితీయ స్థానం, చీపురుపల్లి పాఠశాల విద్యార్థి కె ఆదిత్య తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. హ్యాండ్ రైటింగ్‌లో బొండపల్లి మండలం దేవపల్లి ఉన్నత పాఠశాల కె.లాస్యశ్రీ ప్రథమ స్థానం, పూసపాటిరేగ మండలానికి చెందిన విద్యార్థి ఎం యశస్విని ద్వితీయ స్థానం, భోగాపురం విద్యార్థిని కె.నిహారిక తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఫోక్ డాన్స్ ఎస్ కోట ఉన్నత పాఠశాల విద్యార్థి కె కావ్యశ్రీ టీము ప్రథమ స్థానం, నెల్లిమర్ల అంబేద్కర్ గురుకులం విద్యార్థిని కె.కావ్య టీము ద్వితీయ స్థానం, భోగాపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని మాధవి టీము తృతీయ స్థానంలో నిలిచారు. రోల్ ప్లే విభాగంలో గంట్యాడ మండలం మదనాపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, బొండపల్లి మండలం బిల్లలవలస ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, ఎస్.కోట మండలం ధర్మవరం ఉన్నతపాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. వీరు ఈనెల 23న విజయవాడలో నిర్వహించనున్న రంగోత్సవ్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ కె.రామకృష్ణారావు తెలిపారు.

# ఘనంగా రాజపాత్రునిపాలెం రావాలమ్మ జాతర



**కొత్తవలస జనవరి 21 మేజర్ న్యూస్ :** రాజ పాత్రుని పాత్రుని పాలెం గ్రామంలో గ్రామ దేవత శ్రీ రావాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో గల రాజు పాత్ర పాలెం గ్రామంలో గ్రామ దేవత కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ రావాలమ్మ జాతర బుధవారం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారిని ఊరేగింపుగా మేళతాళాలతో తొమడపెద్దు గరిడేలతో తప్పుడు గుళ్ళు మహిళా కోలాటశీ బాణసంచా కాలుస్తూ ఊరేగింపుగా గ్రామ ప్రజలందరూ వెళ్లి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారు కి ధూపదీప నైవేద్యాలుతో పూజలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది జనవరి మాసంలో సంక్రాంతి పండగ అయినా మరుచటి వారంలో అదే రోజున ఈ జాతర నిర్వహించడం ఆనవాదిగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు జాతర సందర్భంగా బంధువులతో గ్రామమంతా సందడి చేశారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**రామభద్రపురం మేజర్ న్యూస్ జనవరి 21 :** బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఐసిడిఎస్ సూపర్ వైద్యులు కృష్ణ కుమార్ సూర్య కుమార్ కోరారు. బుధవారం రాయవలస చర్చ్, సెంటరు వద్ద సంబంధిత మత పెద్దలతో చర్చలు జరిపి బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి జరపాలని కోరారు.

బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన లక్ష్యంగా చేసుకొని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బాల్య వివాహ విముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రచారాల నిర్వహిస్తున్నామని ఆమె వివరించారు. బాల్య వివాహాల కారణంగా జరిగే నష్టాలను స్థానికులకు వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని ఆమె కోరారు. కొండ కేంగువ హైస్కూల్ పిల్లలు.తో ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, కృష్ణకుమార్, సూర్య కుమార్.రత్నా. కుమారి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి



**నెల్లిమర్ల, జనవరి 21, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలనలో భాగంగా మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎన్ మేనేజర్ అరుణ వెల్లడించారు. నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో ఏపిఎం సురేష్ ఆధ్వర్యంలో వ- నారిపై సిఆర్ పిలు, వివోఎలకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కార్యక్రమాలు సకాలంలో విజయవంతంగా అమలు కావాలంటే సమాఖ్యలు బలంగా పనిచేయాలని అన్నారు. సమాఖ్యలు విధిగా సోషల్ క్యాపిటల్ పెంచుకోవాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్క పేద మహిళ అవసరాలు గుర్తించి, వారికి కావలసిన చేయూత అందిచడానికి గ్రామ స్థాయిలో వ-నారీ/సి.ఆర్.పి వ్యవస్థ అవసరమని చెప్పారు. కార్యక్రమంలో ఎల్ సి నాని, సీసీలు పాల్గొన్నారు.

## ఈ-నారీ, సిఆర్‌పి వ్యవస్థతో పారదర్శకత




**బాడంగి, జనవరి 21, మేజర్ న్యూస్ :** బాడంగి మండల మహిళా సమాఖ్య వెలుగు కార్యాలయంలో ఈ-నారీలు, సిఆర్‌పిలకు ఏపీఎం ఎ.రత్నకుమార్ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం 2026 జనవరి 21 నుండి 24 వరకు బ్యాచ్‌ల వారీగా నిర్వహించనున్నారు.ఈ శిక్షణలో భాగంగా ఏపిఎం రత్నకుమార్ మాట్లాడుతూ, మొత్తం నాలుగు బ్యాచ్‌లుగా శిక్షణను విభజించి, ప్రతి బ్యాచ్‌కు 40 నుంచి 50 మంది వరకు ఈ-నారీలు, సిఆర్‌పిలు హాజరవుతారని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో ఈ-నారీలు, సిఆర్‌పిలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ-నారీ, సి ఆర్ పి వ్యవస్థ ద్వారా మహిళా సంఘాల సభ్యులు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, ఈ-నారీలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## అమ్మవారి యాత్ర ఏర్పాట్లకు ముహూర్తపురాట



**చీపురుపల్లి జనవరి 21 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 28వ జాతరకు బుధ వారం ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు ఆధ్వర్యంలో ముహూర్తపురాట వేసారు. ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో ఘనంగా నిర్వహించనున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఏర్పాట్లకు ఆలయ ప్రాంగణం వద్ద ముహూర్తపు రాటను ఆలయ సంప్రదాయాల ప్రకారం వైభవంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ గద్దె బాబురావు, టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, ఇజ్జిరోతు రాంబాబు, జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి అద్దూరు వంశీయుల తరపున అద్దూరి కృష్ణ కుటుంబ సభ్యులు, ఈవో ఎన్ నానాజీబాబు, ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 23న లోకేష్ జన్మదిన వేడుకలు : టీడీపీ



**చీపురుపల్లి జనవరి 21 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువనేత, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని 23న పురస్కరించుకుని చీపురుపల్లి నియోజకవర్గంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పిలుపునిచ్చారు. ఈ వేడుకల ఏర్పాట్లపై స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులతో ఆయన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిప్రదాతగా, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న లోకేష్ పుట్టినరోజును పండుగలా జరపాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో అన్నదానం, రక్తదాన శిబిరాలు, ఆసుపత్రులలో పండ్ల పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. పార్టీ శ్రేణుల భాగస్వామ్యంతో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల స్థాయి ముఖ్య నేతలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** తెదేపా జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించినట్లు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి ఈశ్వరరావు తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తు జన హృదయాలను గెలిచి తెలుగుదేశం పార్టీకి ఆశకిరణమై ఎదిగి ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు గజపతినగరం పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నందున తెదేపా నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పట్టాదారు పాసుపుస్తకాలు పరిశీలించాలి

**– జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్**



**నెల్లిమర్ల, జనవరి 21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండ గుంపాం గ్రామంలో జరుగుతున్న పట్టాదారు పాసు పుస్తకాల వెరిఫికేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ బుధవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డుల పరిశీలన తీరును ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం ఫీల్డ్ స్టాఫ్‌తో సమీక్ష నిర్వహించి, విధివిధానాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి రికార్డుల ధృవీకరణ అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఇందులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి సర్వే నంబర్‌ను నిశితంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి రైతుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పాసు పుస్తకాల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల నుంచి అందే వినతులను వెంటనే పరిష్కరించాలని, పారదర్శకతకు పెద్దపీట వేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు, సర్పంచి పతివాడ అప్పన్న, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహల నిర్మూలనే ధ్యేయంగా అందరూ పాటుపడాలి "సిడిపిఓ ఆరుద్ర"



**గుర్ల, జనవరి 21,మేజర్ న్యూస్ :** బాల్యవివాహల నిర్మూలనే ధ్యేయంగాఅందరూ పాటుపడాలని గుర్ల ఐసిడిఎస్ సిడిపిఓ ఆరుద్ర కోరారు. బుధవారం పెనుబర్తి, తాత వారి కట్టలీ,చింతపల్లి పేటగ్రామాల్లో ఉన్న రామ మందిరాలు గ్రామస్తులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విముక్తి భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన లక్ష్యంగా చేసుకొని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.బాల్య వివాహాల కారణంగా జరిగే నష్టాలను స్థానికులకు వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని విద్యుపైన దృష్టి సారించాలని ఆమె కోరారు.ప్రస్తుతం విద్యా ప్రమానా లు మెరుగుగా ఉంటే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. మీ పిల్లలు భవిష్యత్తు నాశనం చేయకుండా ఉన్నత లక్ష్యాలు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శకుంతల,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఇన్‌ఛార్జ్ కమిషనర్ అప్పలరాజు






**విజయనగరం కార్పొరేషన్ జనవరి 21: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీం బిల్డింగ్ పీనలైజషన్ (బీపీఎస్) పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు తెలియజేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ కిల్లాన అప్పలరాజు అన్నారు.

బుధవారం సాయంత్రం కార్యాలయంలో ప్రణాళిక సిబ్బంది, కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయాల వారీగా దరఖాస్తులు వచ్చిన విధానంపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985 నుండి ఇప్పటివరకు ఉన్న అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునే విధంగా ప్రజలలో విస్తృత చైతన్యం తీసుకురావాల న్నారు. కేవలం 10 వేల రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకుని తదుపరి భవనం యొక్క ప్లాను, సంబంధిత వివరాలను అందించవచ్చని చెప్పారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించి ప్రతి ఒక్కరూ అక్రమ భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఐవి రమణమూర్తి, హరిబాబు, టిపిఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్



**విజయనగరం కార్పొరేషన్ జనవరి 21: మేజర్ న్యూస్ :** నగరంలోని 40, 41వ నెంబర్ల సచివాలయాలను నగర పాలక సంస్థ ఇన్ ఛార్జ్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, మూమెంట్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఆస్తి పన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని అడ్మిన్ కార్యదర్శులకు ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయానికి రెవెన్యూ వసూళ్ల లక్ష్యాలను అధిగమించాలని చెప్పారు. అనంతరం దీర్ఘకాల బకాయిలు ఉన్న ఇళ్లకు రెడ్ నోటీసులను, నీటి చార్జీలు బకాయి ఉన్న యాజమానులకు నోటీసులు అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఇన్ ఛార్జ్ కమిషనర్ అప్పలరాజు



**విజయనగరం కార్పొరేషన్ జనవరి 21: మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నగర పాలక సంస్థ ఇన్ ఛార్జ్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు హెచ్చరించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం పలు ప్రాంతాలలో పర్యటించిన ఆయన పారిశుద్ధ్య పనితీరును పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. తడి చెత్త పొడి చెత్త వర్గీకరణ చేసి చెత్తను అందించే విధంగా ప్రజలలో మరింత అవగాహన తీసుకురావాలని ఆదేశించారు. కాలువల్లో చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. అన్న కాంటీన్‌కి చేరుకున్న ఆయన ఆహార పదార్థాల నాణ్యత గురించి ఆరా తీశారు.

## ఉపాధ్యాయులు విద్యార్థినిలపై అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు



**రామభద్రపురం, జనవరి 21 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలపై ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెలమల ప్రసాదరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో బుధవారం ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలను పిల్లలుగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అలా కాకుండా విపరీతమైన చేష్టలు చేసిన వారిపై పోక్సో కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు.

అలాగే పాఠశాలలో విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై కూడా అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలపై ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడినా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు తిరుమల ప్రసాద్, పెంటయ్య, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలి : బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి

**బొబ్బిలి జనవరి 21: మేజర్ న్యూస్ :** పోలీసులు తెలిపిన విధంగా ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి తెలిపారు. ఈ మేరకు సాయంత్రం బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి ఆధ్వర్యంలో బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఎసచవతీతీచ లు ఆర్. రమేష్, వి. జ్ఞాన ప్రసాద్ స్టేషన్ సిబ్బంది తో పాటు గా బొబ్బిలి టౌన్ లో మెయిన్ రోడ్డు లో ట్రాఫిక్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పట్టణం లో గల వర్తకులు, వాపారస్తులు కు ప్రజలకు ట్రాఫిక్ అవగాహన కల్పిస్తూ, ద్విచక్ర వాహనదారులు వాహనములు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మద్యము సేవించి వాహనములు నడపరాదు అని మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించని వారి పైన కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. మన మిత్ర యాప్ వినియోగించు కోవాలని తెలిపారు.



# ఒప్పో ఇండియా రెనో15 సిరీస్ ఆవిష్కరణ

**– ఏఐ పోర్ట్రైట్ కెమెరా, పూర్ టోన్ టెక్నాలజీ, పాపాట్ ఫీచర్లతో ట్రావెల్ ఫొటోగ్రఫీకి చిరునామా**




**విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఒప్పో ఇండియా ఈ రోజు తన ప్రీమియం రెనో15 సిరీస్‌ను మూడు వేరియంట్‌లతో రెనో15 ప్రో, రెనో15 ప్రో మినీ, రెనో15 ఆవిష్కరించింది. యువ ప్రయాణికులు, ఫొటోగ్రఫీ ఇష్టపడే వారిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ సిరీస్లో ఆధునిక కెమెరా సిస్టమ్?, ఇంటెలిజెంట్ ఏఐ, ఆకర్షణీయమైన డిజైన్ ఉన్నాయి. ప్రకృతి అంశాల ఇన్స్పిరేషన్ తో కలర్ ఫినిష్?లు, ప్రపంచంలో తొలి హోలోఫ్యూజన్ టెక్నాలజీ తో, రెనో15 సిరీస్ కాంపాక్ట్, సౌకర్యవంతమైన ఆకృతిని బలమైన నిర్మాణ నాణ్యతతో కలిపి అందిస్తుంది. రెనో15 ప్రో, రెనో15 ప్రో మినీ 200ఎంపీ కెమెరాతో ఫొటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకెళ్తాయి. అద్భుతమైన క్లారిటీని అందిస్తాయి. దీన్ని 50ఎంపీ 3.5ఎక్స్ ఆప్టికల్ జూమ్ లెన్స్, 120ఎక్స్ డిజిటల్ జూమ్, పూర్ టోన్ ఇమేజింగ్ టెక్నాలజీ, ఏఐ ఎడిటింగ్ టూల్స్తో అందిస్తుంది. ఈ సందర్భంగా ఒప్పో ఇండియా కమ్యూనికేషన్స్ హెడ్ గోల్డీ పట్నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 100 మిలియన్లకు పైగా ఒప్పో యూజర్లు ఉన్నారన్నారు. వినియోగదారుల అంచనాలు ప్రీమియం అనుభవాల వైపుకు మారుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా కెమెరా సిస్టమ్?లు, ఇంట్యూయిటివ్ ఏఐ, ప్రత్యేక డిజైన్, సమగ్ర యూజర్ అనుభవం పరంగా. రెనో సిరీస్ నిరంతరంగా సాధిస్తున్న విజయం మా నిబద్ధతను చాటుతోందన్నారు. వినియోగదారులు కేవలం చిన్నపాటి మార్పుల కంటే, తమ రోజువారీ జీవితంలో నిజంగా ఉపయోగపడే ఫీచర్లనే.

## సికిల్ సెల్ ఎనీమియా పోస్టర్ ఆవిష్కరణ



**అరకులోయ, జనవరి 21, మేజర్‌న్యూస్:** సికిల్ సెల్ ఎనీమియా పోస్టర్లను ఏపీఎస?ర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర బుధవారం ఆవిష్కరించారు. అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 24వ తేదీ శనివారం సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.దీనికి ముందుగా సికిల్ సెల్ ఎనీ మియా పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని దొన్నుదొర చేతుల మీదుగా చేయించారు.కళాశాల ప్రాంగణంలో 24వ తేదీన జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని కళాశాల నిర్వాహకులు, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ బృంద సభ్యులు కోరుతూ ఆహ్వానించారు.ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా గూర్చి అందరూ అవగాహన చేసుకోవాలన్నారు.కూటమి ప్రభుత్వం చొరవతో నేడు అరకు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని,త ద్వారా రక్తహీనత ఉన్న వారికి బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.గిరిజన ప్రాంతంలో అధికంగా సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారని, ఈ మేరకు అటువంటి వారికి అవగాహన పరచడం ఎంతో అవసరమని భావించి అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సికిల్ సెల్ ఎనీమియా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.ఈ అవగాహన సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొని సికిల్ సెల్ ఎనీ మియా పై అవగాహన పొందాలని దొన్నుదొర కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వంతల. వెంకటరావు,అరకులోయ నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి గెన్ను,టిడిపి యువజన నాయకుడు పెట్టెలి.బాలుదొర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**– వి బి రామ్ జీ రద్దు చేయాలి**

**– 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలి**



**అరకులోయ, జనవరి 21, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎనరజీఎస్) చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని గిరిజనులు పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గిరిజనులు బుధవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన దొరవలస గ్రామంలో గిరిజనులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బ్యానర్లను చేతపట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధి గ్యారంటీ పేరుతో ఇంటింటా ప్రచారంలో భాగంగా సీపీఎం నాయకులు కిల్లో. ముకుంద్, ముసిరి. మల్లన్న మాట్లాడుతూ 2005 సంవత్సరంలో వామపక్ష పార్టీల ఉద్యమం వల్ల ఈ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని అమలుపరిచిన నాటి నుంచి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు చెప్పారు.కేంద్ర ప్రభుత్వం భూస్వాములు, పెత్తందారులు ఒత్తిళ్లకు తలోగ్గి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతోందని వారు విమర్శించారు.కేంద్రం మంజూరు చేస్తున్న నిధులను కూడా దశ లవారీగా కుదిస్తుందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అనేకమంది పేద ప్రజలు ఉపాధి నుండి దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని వారు వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి పని హక్కు కల్పించాలని,కనీసం రోజు కూలీ 600 వరకు పెంచాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని కిల్లో. ముకుంద్, ముసిరి. మల్లన్న డిమాండ్ చేసారు.

## ఒరిస్సాలో హోంమంత్రి అనిత చిత్రపటానికి పాలాభిషేకం



**నక్కపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఒరిస్సా రాష్ట్రంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చిత్రపటానికి పెన్షన్ దారులు పాలాభిషేకం చేశారు.ఎన్నికల్లో వలస లో ఉన్న పెన్షన్దారులకు వారు ఉన్న ప్రదేశానికి పింఛన్ తెచ్చే అందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం వారు ఖాతా లో నగధు ప్రభుత్వం జమా చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వాణ శాఖ మంత్రివర్యుల వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో 18 గ్రామాల మత్స్యకార సీనియర్ నాయకులు నాయకత్వంలో రాజయ్యపేట టీడీపీ సీనియర్ నాయకులు సమక్షంలో ఒరిస్సా రాష్ట్రానికి వెల్లి అందజేశారు. భవిష్యత్తులో పింఛన్ తీసుకునేందుకు ఇబ్బందులేకుండా పూరి, కోణార్క్, పెన్షన్ దారుల దగ్గరికి టిడిపి నాయకులు వెల్లి బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, స్మార్ట్ రేషన్ కార్డు జిరాక్స్, పెన్షన్ బుక్ జిరాక్స్, వివరాలు సేకరించారు. ఆ వివరాలు ఆధారంగా వచ్చే నెల నుండి వారి అకౌంట్లో డబ్బులు పడేటట్లు ఎంపిటిసి పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు తోపాటు పలువురు అవగాహన కల్పించారు. మత్స్యకారులను కలిసిన వారిలో పూరి, కోణార్క్, గ్రామ పెద్దలు బొంది, అప్పారావు, ఎరిపల్లి గుర్రమ్మ, కోడ సూరిబాబు, బొంది రమణ, పిక్కి అప్పలరాజు, జగ్గ, అర్జిల్లి తాతాజీ, కొండమ్మ, మహిళలు తదితరులు ఉన్నారు.

## ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

**– ఎంపీకి గిరిజనుల కృతజ్ఞతలు**



**అరకులోయ, జనవరి 21, మేజర్‌న్యూస్:** అరకులోయ పురాతన తంతి తపాల కార్యాలయం కాలనీలో సిమెంటు కాంక్రీట్ రోడ్డు(సిసి రోడ్డు)నిర్మాణానికి పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు భూమి పూజ నిర్వహించారు. తమ కాలనీలో సిసి రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు, కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ. తనూజరాణిని అభ్యర్థించారు.దీంతో ఎంపీ పాత పోస్ట్ ఆఫీస్ వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి గాను 15 లక్షల రూపాయలు మంజూరు చేశారు.ఎంపీ మంజూరు చేసిన నిధులు వెచ్చించి యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్డు నిర్మించాలని భావించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు సర్పంచ్ చేతుల మీదుగా మంగళవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేయించారు.అదేవిధంగా సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీకి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సిసి రోడ్డు నిర్మాణం పూర్తయితే పాత పోస్ట్ ఆఫీస్ కాలనీ వాసులతోపాటు విజ్ఞాన భారతి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పక తప్పదు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కిల్లో.రామన్న,సూపర్ ఎంపీపీ నరసింగమూర్తి, స్థానిక ఎంపీటీసీ దురియా. ఆనంద్ కుమార్, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు స్వాభి. రామూర్తి, అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షులు ఎల్. బి. కిరణ్ కుమార్, వైయస్సార్సిపి నాయకులు మండ్యా కేడ్. బాలరాజు, అప్పలస్వామి, నొబో, పూర్ణచందర్, సన్యాసి, స్వాభి. ఏలిశ్వరావు, రామ్ చందర్, ఎల్.బి.ఆనంద్, దేవదాస్, రాము, ప్రసాద్, గురుమూర్తి, ధర్మ నాయుడు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బి.కింతాడ, గరిశింగి గ్రామాల్లో తీర్థాల సందడి

**– రసవత్తరంగా సాగిన ఎడ్లబళ్లు ప్రదర్శన**

**– మరిడిమాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు**



**దేవరాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడలో మరిడిమాంబ అమ్మవారి తీర్థం, గరిశింగిలో పరదేశమ్మ అమ్మవారి తీర్థాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. బి.కింతాడలో మరిడిమాంబ అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, రావికమతం మండల పరిశీలకుడు,మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు కొమర బాబురావు, పోతల నాయుడు, కడిమి నాగేశ్వరరావు, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎడ్ల పరుగుల పందెం పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో జనం తరలి రావడంతో ఆ గ్రామం సందడిగా మారింది. అలాగే గరిశింగి గ్రామంలో జరిగిన పరి దేశమ్మ తీర్థ మహోత్సవానికి చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజలతో ఆ గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## గౌరీ పరమేశ్వరుల ఉత్సవమునకు నాయకులతో మాట్లాడుతున్న డిఎస్పి విష్ణు స్వరూప్



**మునగపాక, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి విష్ణు స్వరూప్ తో గౌరీ పరమేశ్వర ఉత్సవ కమిటీ ప్రతినిధులు బుధవారం కలిసి మాట్లాడారు, ప్రజలు ప్రతి సంవత్సరం పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీ నేతలు కలిసి,గౌరీ పరమేశ్వరం మహోత్సవం నకు ఘనంగా నిర్వహించడానికి పోలీస్ అధికారులు సహకరించాలని నాయకులు బొడ్డేడ ప్రసాద్,సర్పంచ్ దిమ్మల అప్పారావు, టెక్కలి పరుశురాం,ఆడారి కాశిబాబు, పెంటకోట ఆదినారాయణ, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి అప్పలనాయుడు,మద్దాల వీరు నాయుడు బొగడకుర్తి గణేష్ , దొడ్డి బుజ్జి, కాండ్రేగుల జగన్, పెంటకోట నెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు, స్థానిక ఎస్సై పి ప్రసాదరావు పర్యవేక్షణలో ఉత్సవం నిర్వహించడానికి, ఉత్సవ కమిటీ, పోలీస్ అధికారులకు సహాయ సహకారాలు అందిస్తామని, హామీ ఇచ్చారు.

## వ్యాన్ అదుపు తప్పి వలస కార్మికుడు మృతి

**- ప్రాణం తీసిన నిర్లక్ష్యం**



**అచ్యుతాపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వ్యాన్ అదుపు తప్పి ఒక వలస కార్మికుడు మృతి చెందిన దుర్ఘటన ఆది వారం జరగగా, మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు తెలిపిన వివరాల ప్రకారం ఆది వారం ఉదయం 5.56 గంటలకు సెజ్లో గల ఏ.ఆర్ లైఫ్సన్స్ పరిశ్రమకు కార్మికులను తీసు కువెళ్లే వాహనం పూడిమడక రోడ్ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఈఎస? ఆసుపత్రి వద్దకు వచ్చే సరికి వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపుతప్పి బోల్తా పడింది. అప్పటికి లగేజ్వ్యాన్లో ఉన్న 14 మంది రహదారిపై పడిపోవడంతో తీవ్రంగా గాయాలపాలయ్యారు. వారిలో ఒకరు ఝూర్ఖండ్కు చెందిన రాబిన్ మరండీ (46) అనకాపల్లి ఉషా ప్రైమ్లో చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మిగిలిన కార్మికులు నెమ్మదిగా కోలుకుంటున్నార ని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

## నేడు మండల ప్రజావేదిక

**పెదబయలు, జనవరి 22, మేజర్‌న్యూస్:** పెదబయలు మండలంలో 23 పంచాయితీలలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మండల ప్రజా వేదిక జరుగుతుందని మండల పరిషత్ ప్రోగ్రాం అధికారి తెలిపారు 23 పంచాయతీలలో పంచాయతీ వారీగా 16 విడతగా సామాజిక తనిఖీ గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తూ చేపట్టిన తనిఖీ కార్యక్రమం గురువారం నాడు మండల కేంద్రంలో గల గ్రామీణ ఉపాధి కార్యాలయం జిల్లా అధికారుల ప్రజా ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించిన సామాజిక బృందం ప్రజా వేదిక ముందు వివరించనున్నారని పేర్కొన్నారు. 16వ సామాజిక తనిఖీ సుమారు నెల రోజుల పాటు గ్రామాలలో తనిఖీ బృందం ప్రత్యక్ష పరిశీలన చేయకుండానే ఉపాధి హామీ పనుల నిధులను జమ కట్టినట్లు పలువురు ప్రజాప్రతినిధులు అరోపిస్తున్నారు. గతంలాగ తనిఖీ బృందం గ్రామాలలో పర్యటించే పనులను పరిశీలించి నిధుల కర్చువరాలను జమ్మకట్టే వారిని ఈ ఏడాది గోప్యంగా సామాజిక బృందం నిధుల ఖర్చు వరాలను పరిశీలించడం పై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

## షటిల్ బ్యాడ్మింటన్ కోచ్‌గా ఉమామహేశ్వరరావు నియామకం



**దేవరాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వి. ఉమామహేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ అండర్-19 బాలుర షటిల్ బ్యాడ్మింటన్ జట్టు కోచ్‌గా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 28 నుంచి ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆయన ఆధ్వర్యంలో ఏపీ జట్టు పాల్గొననుంది. అక్కడ ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణతో పాటు పోటీలు నిర్వహించనున్నారు. గత 33 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా పలు పాఠశాలల్లో ఉమామహేశ్వరరావు సేవలందిస్తున్నారు. క్రమశిక్షణ, శిక్షణ పట్ల అంకితభావంతో పలువురు క్రీడాకారులను తయారు చేసిన ఘనత ఆయనకి దక్కుతుంది. ఈ నియామకం పట్ల గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## మునగపాక బీసీ కాలనీలో అభివృద్ధి పనులు



**మునగపాక, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పంచాయతీ పరిధిలో బిసి కాలనీలో ఎంపీటీసీ నిధులు మరియు పంచాయతీ నిధులతో కలిపి రెండు లక్షల 50 వేల రూపాయలతో డ్రైనేజీ కాలువ భూమి పూజ బుధవారం జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీటీసీ బి గణేష్,ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, దాడీ పోలీస్,ఆడారి అప్పలనాయుడు,బలిరెడ్డి సూరి అప్పారావు,పీల శివ,మర్లపల్లి ప్రసాద్,గ్రామ పెద్దలు ఆడారి గోపి పెంటకోట శీను బీసీ కాలనీ గ్రామ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ ఆర్థిక రుణాలు యాక్షన్ ప్లాన్ విడుదల

**- ఏప్రిల్ 11 నుండి మే 20 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్ ప్రారంభం**

**- అర్హత కలిగిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి - ఏ ఏ ఎస్ సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు**



**దేవరాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఎస్సీ లబ్ధిదారుల కోసం కూటమి ప్రభుత్వం 2025 -26 సంవత్సరానికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా పలు యూనిట్ల ప్రాతిపదికన ఆర్థిక చేయూత రుణాలు ప్రభుత్వం అందించడానికి మార్గదర్శకాలు విడుదల చేసిందని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు తెలిపారు. దేవరాపల్లిలో బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక ప్రణాళిక ప్రకారం ఏప్రిల్ 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్ ప్రారంభం అవుతాయన్నారు. ఇందులో మెడికల్ షాపు, మెడికల్ ల్యాబ్, ఎలెక్ట్రిక్ బ్యాటరీ, ఛార్జింగ్ యూనిట్, ఎలెక్ట్రిక్ ఆటో, పాసింజర్ కార్ (4 వీలర్), గూడ్స్ ట్రక్ తదితర యూనిట్ల ద్వారా అవకాశం కల్పించనున్నట్లు అప్పారావు తెలిపారు. కార్పొరేషన్ రుణాలకు అర్హత కలిగిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాటపల్లి అప్పారావు కోరారు.

## బెల్లం రైతులతో మాట్లాడుతున్న బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో బెల్లం తయారు చేస్తున్న రైతులతో మంగళవారం అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, అరకు పార్లమెంట్ పరిశీలకులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ రైతులతో మాట్లాడారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రైతులు తయారుచేసిన బెల్లానికి సరైన గిట్టుబాటు ధర కల్పించడం లేదని, అప్పులు చేసి వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టిన కనీస ధర ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారని ప్రసాద్ అన్నారు, ఈ కూటమి ప్రభుత్వంలో రైతులకు సరైన న్యాయం జరగడం లేదని, చాలామంది రైతులకు రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి డబ్బులు రైతులకు పడడం లేదని అన్నారు, దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే రైతుల తరపున వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని బొడ్డెడ ప్రసాదు తెలిపారు ఈ కార్యక్రమంలో తిమ్మరాజుపేట ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్,రియల్ ఎస్టేట్ ఆడారి రాజు, రైతులు పాల్గొన్నారు

## ఎరువులు షాపుల్లో తనిఖీలు

**ఆమదాలవలస, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో గల ఎరువుల షాపులను మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు మంగళవారం పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎరువులు పురుగుమందులు నిల్వలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. షాపుల వద్ద ధరల వివరాలతో పాటు ఎరువుల నిల్వల వివరాలను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని షాప్ యజమానులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల్లో 20.20.0.13 , 28.28.0, 16.16.16, కాంప్లెక్ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. 18.06 మెట్రిక్ టన్నులు మన గ్రోమోర్ సెంటర్, శివ బాలాజీ రైతు డిపో, కిసాన్ బెస్ట్ ఛాయస్ మార్ట్ లో అందుబాటులో ఉన్నాయని, పోటాష్ 17.05 మెట్రిక్ టన్నులు యస్.యస్.పి 3.20 మెట్రిక్ టన్నులు డీ.ఏ.పి 5.70 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కాంప్లెక్స్ ఎరువు కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని షాపు యజమానులకు హెచ్చరించారు.



## అల్లూరి జిల్లాలో కేంద్ర నోడల్ అధికారి సుడిగాలి పర్యటన

**- జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష**




**అరకులోయ, జనవరి 21, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేంద్ర నోడల్ అధికారి, పీఎం డీడీకేవై జాయింట్ సెక్రటరీ టూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ అమిత్ సింగ్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్ తో కలసి జిల్లా వ్యాప్తంగా సుడిగాలి పర్యటన జరిపారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వం సంక్షేమ పథకాలు,వ్యవసాయ అభివృద్ధి పనులను కేంద్ర అధికారి క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. అరకులోయ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను సందర్శించి విత్తన,ఎరువుల నమూనాల విశ్లేషణ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.తుడుం గ్రామంలో కూరగాయల సాగును పరిశీలించిన తరువాత ఆయన దృష్టికి గిరిజన రైతులు సాగునీటి సమస్యను తీసుకువచ్చి నీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆయన ఇరిగేషన్ శాఖ ద్వారా తగినన్ని చెక్ డ్యామ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.చినలబుడు గ్రామంలో కాఫీ తోటలను, డుంబ్రిగుడ మండలంలోని కొర్రాయి గ్రామంలో అవకాడో, అల్లం,మిర్చి పంటలను ఆయన పరిశీలించారు. అదేవిధంగా పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన గంజాయిగుడ గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని సందర్శించి,ప్రకృతి వ్యవసాయ ప్రదర్శనను, బీజామృతం తయారీ విధానాన్ని ఆసక్తిగా గమనించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అరకు, గంజాయిగుడలలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని సందర్శించి,దేశీయ కోళ్ల పెంపకం చేపట్టిన గిరిజన మహిళ కొర్రా.అమలతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. అరకులోయ పర్యాటకశాఖ హరిత వ్యాలీ రిసార్ట్స్?లో జిల్లా కలెక్టర్,వ్యవసాయేతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో పీఎం డీడీకేవై పథకల అమలు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయ రుణాల పరిష్కారం,పీఎం కిషన్ కె సి సి వంటి కన్వర్జెన్స్ పై సమీక్షించి వాటి పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ఉత్పత్తులపై అరకు కాపీ,మిరియాలు, పసుపు,రాజ్మా చిక్కుడు వంటి ఉత్పత్తులపై వివరించారు.అరకు కాపీ నాణ్యత పై కాపీ రైతులకు ఇచ్చే ప్రోత్సాలపై ఆయన క్షుణ్ణంగా వివరించారు. పాడేరు మండలం,కుమ్మరి పుట్టు గ్రామ పాడి రైతు లతో మాట్లాడుతూ పాల దిగుబడి, ఉత్పత్తి మరియు పాడిపశులకు ఏర్పాటు చేసిన షెడ్స్ నిర్మాణాలపై పాడి రైతులను అడిగి తెలుసుకున్నారు.కరకపూర్ లో వాసన్ ఎన్జీవో ల సహకారంతో నిర్మించిన ఎలివేటెడ్ గోట్ షెడ్స్ ను పరిశీలించి మేకల ఉత్పత్తి, వాటిపై ఆదాయ దిగుబళ్ళ వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ,ఉద్యానవనశాఖ,పశు వర్ధక శాఖ,లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లాకు సంబంధించిన వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**నందిగాం, జనవరి 21, మేజర్‌న్యూస్:** నందిగామ మండలం దేవలభద్ర గ్రామానికి చెందిన పట్నాన శివశంకర్ తన సొంత పొలంలో వరి నారు మోస్తుండగా అస్వస్థకు గురి అయి కిందపడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ద్విచక్ర వాహనంపై టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు అనుమానం వ్యక్తం చేశారు. శివశంకర్ కి మూడేళ్ల కిందట మీనాక్షితో వివాహం జరిగింది. శివశంకర్ కి ఇద్దరు సోదరులు ఉండేవారు వారు బిఎస?ఫ్ లో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో ఒక సోదరుడు మృతి చెందగా, మరొకరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శివశంకర్ ఈ విధంగా మృతి చెందడం గ్రామంలో విషాదం నెలకుంది .ఈ మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదాలతో సమాజానికి నష్టం



**డుంబ్రిగుడ, జనవరి 21, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకే కాకుండా సమాజానికి తీరని నష్టం కలిగిస్తాయని ఎస్సై సురేష్ అన్నారు. కించుమండ సంతబయలులో బుధవారం జరిగిన సంతలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని పోలీసు శాఖ ఆధ్వర్యాన నిర్వహించారు. ఇటీవల నారింజవలస గ్రామానికి చెందిన మహిళా రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. బాధితురాలి కుటుంబానికి సమావేశానికి ఆహ్వానించి నిత్యావసర సరకులను ఆయన అందజేశారు. రోడ్డు భద్రతను జీవిత భాగంగా భాగస్వామిగా భావించాలని ఆయన కోరారు పోలీసు సిబ్బంది, వాహనదారులు, గిరిజనులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గిరిజనుడి మృతి



**అరకులోయ, జనవరి 21, మేజర్‌న్యూస్:** రైలు కింద పడి ఓ గిరిజనుడు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు.అరకు రైల్వే స్టేషన్ ఎదురుగా ఈ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస గ్రామ వాస్తవ్యుడు గుజ్జెల.రమేష్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా లేకపోవడంతో గత కొంత కాలం నుంచి ఆయన మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిలా ప్రవర్తించేవాడని తెలిసింది.కుటుంబ సభ్యులు బయటకు రాకుండా ఇంటి తలుపులు మూసివేసి నివాస గృహానికి సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ కు ఎదురుగా గుజ్జెల.రమేష్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు చెబుతున్నారు. మృతుడికి భార్య బిడ్డలు ఉన్నారు.

## జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలో సతీష్ కు ప్రథమ స్థానం



**కోటబొమ్మాళి, జనవరి 21, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోత్సవ్ 2025-26 పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి మూగు సతీష్ బుధవారం వమరవల్లి డైట్ లో చిత్రలేఖనం (డ్రాయింగ్ అండ్ పెయింటింగ్) విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు. ఈనెల 23న విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరఫున హాజరుకానున్నాడు. గెలుపొందిన సతీష్ కు, అలాగే తర్ఫీదు ఇచ్చిన చిత్రలేఖన ఉపాధ్యాయులు జి. పాపారావుకు జిల్లా విదయా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ గౌరీ శంకర్, సీనియర్ డైట్ లెక్చరర్ వేణుగోపాలరావు, ఇతర అధయాపకులు అవార్డుతోపాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి..గోవిందరావు, ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల ఎసంసి చైర్మన్ బి. వెంకటరమణమూర్తి విద్యార్థిని, డ్రాయింగ్ టీచర్ ని అభినందించారు.

# కష్టపడే వారికే గుర్తింపు

**- ఎమ్మెల్యే మత్స్యలింగం**



**డుంబ్రిగుడ, జనవరి 21, మేజర్‌న్యూస్:** కష్టపడి పనిచేసే వారికే తగిరన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే మత్స్యలింగం భరోసానిచ్చారు. డుంబ్రిగుడలోని కిడారి భవన్లో ఆ పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ అనుబంధ విభాగాల పదవులను నెలాబారులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, నాయకులపై ఉందన్నారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న రాష్ట్ర జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు పార్టీకి క్రియ శీలకంగా పనిచేసే వారితోనే భర్తీ చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పటిష్టతకే పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిశీలకులు సత్యారావు, ఎంపీపీ ఈశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఉప ఎంపీపీలు ఆనంద్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు



**సంతబొమ్మాళి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం సంతబొమ్మాల్లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే కోటబొమ్మాళి రైల్వే స్టేషన్ లో కీమాన్ గా పనిచేస్తున్న గిన్ని రాజు డ్యూటీ నిమిత్తం కోటపాడు గ్రామం నుండి ద్విచక్ర వాహనం మీద బుధవారం బయలుదేరారు. సంతబొమ్మాళి ఉమాపాలేశ్వర స్వామి ఆలయం సమీపంలో సెప్టి క్లీన్ ట్యాంకర్ రిపేర్ వలన రోడ్డుపై ఆగి ఉంది. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం మీద వస్తున్న గిన్ని రాజు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ఆగిఉన్న సెప్టిక్ ట్యాంక్ కు వెనుక నుండి ఢీకొట్టడంతో చిన్న చిన్న గాయాలు వెంటనే108 వాహనంలో చికిత్స నిమిత్తం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్ములో భూముల రీసర్వే ప్రక్రియ..



**నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్ము గ్రామంలో భూముల రీసర్వే ప్రక్రియను రెవెన్యూ అధికారుల సమక్షంలో బుధవారం నిర్వహించారు. ఖచ్చితమైన భూహక్కులను తెలియజేసేందుకు రీ సర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులు కనిపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అందులో భాగంగా ఈ సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ టీ సత్యనారాయణ తెలియజేశారు. ఈ సర్వే ప్రక్రియలో ఆరస్ డీటీ, జి. కృష్ణారావు, మండల సర్వేయర్ ఎస్.అప్పలస్వామి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం గ్రామ సంఘాల అభివృద్ధికి ఈ-నారి సీఆర్పీల ట్రైనింగ్



**అచ్యుతాపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** మంగళవారం అచ్యుతాపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ-నారి, సీఆర్పీలకు నాలుగు రోజుల శిక్షణ ప్రారంభమైంది. 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నాలుగు బ్యాచ్లుగా జరిగే ఈ కార్యక్రమం, మండలంలోని 1800 స్వయం సహాయక సంఘాలకు (ఎస?చీలు) పుస్తక నిర్వహణ, మెరుగైన జీవనోపాధి సేవలు అందించేందుకు ఉద్దేశించబడింది. 25 ఎస్హెచ్జీలు లోపు గ్రామాల్లో ఇద్దరు ఈ-నారి సీఆర్పీలు, 25కి అంతకంటే ఎక్కువ ఉన్న చోట ప్రతి 10 సంఘాలకు ఒక ఈ-నారి, ఇద్దరు సీఆర్పీలు పనిచేస్తారు. ఈ సీఆర్పీలు ఎస్హెచ్జీలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన, 'మన డబ్బులు మన లెక్కలు' యాప్ డౌన్లోడ్, మెంబర్ ఐడీలు తెలియజేయడం, అనేకర్-2 ఫార్మాట్ అందించడం, సెర్ప్ రుణాలు, స్త్రీ నిధి, ఉన్నతి బ్యాంక్ లింకేజ్, సీఐఎఫ్ లోన్లు డిజిటల్ పేమెంట్లు, సంమ తీర్మానాలు లావా దేవీల మీటింగ్లో చదవడం వంటి సేవలు అందిస్తారు. ఈ శిక్షణ సమావేశంలో ఏపీఎంఎస్ శ్రీనివాసరావు, స్త్రీ నిధి మేనేజర్ ఇది మైలురాయిగా భావించారు." గ్రేస్ ఎల్సీ రమణ, రమేశ్, నాగరాజు, పద్మావతి, సరోజిని, రాంబాబు, ఏ పి భవాని తదితో హాజరయ్యారు. స్థానిక గ్రామ సంధి..మంగళవారం అచ్యుతాపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ-నారి, సీఆర్పీలకు నాలుగు రోజుల శిక్షణ ప్రారంభమైంది. 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నాలుగు బ్యాచ్లుగా జరిగే ఈ కార్యక్రమం, మండలంలోని 1800 స్వయం సహాయక సంఘాలకు (ఎస?చీలు) పుస్తక నిర్వహణ, మెరుగైన జీవనోపాధి సేవలు అందించేందుకు ఉద్దేశించబడింది. 25 ఎస్హెచ్జీలు లోపు గ్రామాల్లో ఇద్దరు ఈ-నారి సీఆర్పీలు, 25కి అంతకంటే ఎక్కువ ఉన్న చోట ప్రతి 10 సంఘాలకు ఒక ఈ-నారి, ఇద్దరు సీఆర్పీలు పనిచేస్తారు. ఈ సీఆర్పీలు ఎస్హెచ్జీలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన, 'మన డబ్బులు మన లెక్కలు' యాప్ డౌన్లోడ్, మెంబర్ ఐడీలు తెలియజేయడం, అనేకర్-2 ఫార్మాట్ అందించడం, సెర్ప్ రుణాలు, స్త్రీ నిధి, ఉన్నతి బ్యాంక్ లింకేజ్, సీఐఎఫ్ లోన్లు డిజిటల్ పేమెంట్లు, సంమ తీర్మానాలు లావా దేవీల మీటింగ్లో చదవడం వంటి సేవలు అందిస్తారు. ఈ శిక్షణ సమావేశంలో ఏపీఎంఎస్ శ్రీనివాసరావు, స్త్రీ నిధి మేనేజర్ ఇది మైలురాయిగా భావించారు." గేస్ ఎల్సీ రమణ, రమేశ్, నాగరాజు, పద్మావతి, సరోజిని, రాంబాబు, ఏ పి భవాని తదితో హాజరయ్యారు. స్థానిక గ్రామ సంధి.

## ఇంగ్లీష్ మాధ్యమం ప్రతిభ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థికి జిల్లాస్థాయిలో మొదటి స్థానం



**రావికమతం, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఇంగ్లీష్ మాధ్యమం (స్పెల్ బి) పోటీల్లో మండలంలో మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థి చైతన్య జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో చైతన్య మొదటి స్థానంలో నిలవడంతో జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. బుధవారం అనకాపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో కూడా చైతన్య ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో ఈనెల 22న జోనల్ స్థాయి విశాఖలో నిర్వహించిన పోటీలకు ఎంపిక చేశారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సత్య సునీల్ తెలిపారు.

## సీతంపేట, కొత్తపెంట గ్రామాల్లో తీర్థ మహోత్సవాలు నేడు



**దేవరాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని సీతంపేట గ్రామ దేవత మరిడిమాంబ తీర్థం మహోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కబాడీ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.15వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 23న కబాడీ పోటీలు నిర్వహిస్తామన్నారు. ముందుగా కబాడ్డీ జట్లు పేర్లు నమోదు చేసుకునేందుకు 9603879509, 7386109792 ఫోన్ నెంబరుకు సంప్రదించాలన్నారు. మండలంలోని కొత్తపెంటలో పైడిమాంబ తీర్థం సందర్భంగా 22న (గురువారం) ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందని కొత్తపెంట ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10వేలు, రెండవ బహుమతి 8వేలు, మూడువ 6వేలు, నాలుగో బహుమతి 4వేలు, ఐదో బహుమతి 2వేలు, ఆరో బహుమతి 1500, ఏడో బహుమతి 1000 చొప్పున ఇవ్వనున్నామని కమిటి సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## హెచ్పీవీ వాక్సిన్ పై డాక్టర్లకు శిక్షణా తరగతులు

**- 14 - 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు హెచ్పీవీ వాక్సిన్ వేయుట లక్ష్యం - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి హైమావతి**




**అనకాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** కెపాసిటీ బిల్డింగ్ ఆన్ ఇమ్యూనైజేషన్ ఫర్ హెచ్పీవీ వ్యాక్సిన్ శిక్షణా కార్యక్రమం జిల్లాలో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మొదటి వైద్యాధికారులు అందరికీ జిల్లా డీఎం అండ్ హెచ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం.హైమవతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అధికారుల సూచనల మేరకు 2 రోజులు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో "14 - 15 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికలు అందరికీ హెచ్పీవీ వాక్సిన్ వేయుట" ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, భారత ప్రభుత్వము వారు ఇమ్యూనైజషన్ ప్రోగ్రాంలో కొత్తగా హెచ్పీవీ వాక్సిన్ ను ప్రవేశ పెడుతుందని, ముందస్తుగా 100 రోజులు ప్రోగ్రాంను నిర్వహిస్తూ, జిల్లాలో సుమారు 22,000 (14-15 వయస్సు గల బాలికలకు) మందికి హెచ్పీవి వాక్సిన్ వేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకొనుటకు, ప్రజలకు అవగాహన పరచుట కోసం ఈ ట్రైనింగ్ అని వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ కె.చంద్రశేఖర్ దేవ్, ప్రోగ్రాం అధికారులు, ఎస రామచంద్ర రావు, పీహెచ్సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- సీఐ స్వామి నాయుడు - కశింకోటలో ఘనంగా 37వ జాతీయ రహదారి మాసోత్సవాలు**




**కశింకోట(అనకాపల్లి), జనవరి 21, మేజర్‌న్యూస్:** కశింకోట పోలీసుల ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి మాసోత్సవములు సందర్భముగా స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కార్మికులు, ఉద్యోగులు, లారీ డ్రైవర్లకు రోడ్ ప్రమాదాలపై అవగాహన శిక్షణా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ ప్రమాదాలపై అవగాహన కొరకు ఫ్యాక్టరీ ఆవరణలో, జాతీయ రహదారిపైన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు, కశింకోట స్టేషన్ హౌస్ ఆఫీసర్ లక్ష్మణ రావు, పోలీస్ సిబ్బంది, సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ ఎన్.వి ప్రసాద రావు, ఫ్యాక్టరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచర్ ) పి.వి .పాండురంగ రావు, ఫ్యాక్టరీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.అప్పా రావు, అసిస్టెంట్ మేనేజర్ (సేఫ్టీ ) ఎస్.కె .మదీనా వల్లి, ఫ్యాక్టరీ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు, లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు మాట్లాడుతూ రోడ్ ప్రమాదములను నివారించుట కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాన్ని నడిపాలని, అలాగే రోడ్ ప్రమాదాల నివారణ కొరకు సాగర్ సిమెంట్ యాజమాన్యం వారు తీసుకుంటన్న చర్యలను ఈ సందర్భంగా ప్రసంశించారు.

## చట్ట వ్యతిరేకమైన చర్యలు చేపడితే కఠిన చర్యలు

**- ఎస పీ ప్రసాద్ రావు**



**మునగపాక, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పరిసర ప్రాంతాలలో అదేవిధంగా లేఔట్ లు, అన్ని ప్రాంతాల్లో, పెట్రోలింగ్ చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పి ప్రసాదరావు అన్నారు, ఈ సందర్భంగా ఎస్సై ప్రసాదరావు మాట్లాడుతూ . ఎవరైనా బహిరంగంగా మద్యం సేవించి లేఔట్ లో తిరిగిన అదేవిధంగా, ఎవరిపై ఐన దురుసుగా ప్రవర్తించిన వారందరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అన్నారు అదేవిధంగా గ్రామంలో ఉండే పెద్దలు ఏదైనా అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్టయితే తప్పనిసరిగా 9440796087 కి సమాచారం తెలియ చేయాలని ఎస్సై పి. ప్రసాదరావు తెలిపారు.

## తెనుగుపూడి, కలిగొట్ల గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు

**దేవరాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి, కలిగొట్ల గ్రామాలలో పశు వైద్యాధికారులు జి గాయత్రీ దేవి, ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. చూడి పశువులకు నిర్ధారణ పరీక్షలు, పశువులకు పెయ్యిలకు నట్టల నివారణ మందులు, మేకల గొర్రెలకు నట్టల నివారణ మందులు, కోళ్లకు టీకాలు వేయడం జరిగిందన్నారు. పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ సురేష్, ఎల్ ఎస్ ఎ శ్రీనివాస్ బుచ్చిబాబు, దివ్య శ్రీను, గోపాలమిత్ర టి.ఎర్రిబాబు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# భక్తుల భద్రతే పరమావధి.. రథసప్తమి ఏర్పాట్లు పటిష్టం

**– కోడి రామ్మూర్తి స్టేడియం, అరసవల్లి క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ – కె ఆర్ స్టేడియం ప్రధాన ద్వారం వద్ద అదనపు లైన్లు.. అరసవల్లి క్యూలైన్లలోనే టికెట్ల స్కానింగ్ – తమన్ మ్యూజికల్ షోకు పకడ్బందీ బారికేడ్లు**



**శ్రీకాకుళం, జనవరి 21, మేజర్‌న్యూస్:** అరసవల్లి రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, ప్రవేశ, నిష్క్రమణ పాయింట్ల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లతో కలిసి కోడి రామ్మూర్తి స్టేడియం, అరసవల్లి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న తుది ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. తొలుత కె.ఆర్. స్టేడియాన్ని సందర్శించిన అధికారుల బృందం, అక్కడ ప్రవేశ మార్గం వద్ద సింహద్వారం వెడల్పు తక్కువగా ఉండటాన్ని గమనించారు. వెంటనే అక్కడి మెట్లను తొలగించి, భక్తుల రద్దీకి అనుగుణంగా అదనంగా మరో నాలుగు క్యూలైన్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్? సూచించారు. అత్యవసర సేవల కోసం అంబులెన్స్, ఫైర్ ఇంజిన్లు మైదానం నుంచి నేరుగా మెయిన్?రోడ్డుకు వెళ్లేలా ప్రత్యేక మార్గాన్ని సిద్ధం చేయాలన్నారు. స్టేడియం అంతటా వెలుతురు సరిగ్గా ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, అడ్డదిడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. పార్కింగ్ కోసం ఆర్.సి.యం స్కూల్ గ్రౌండ్‌ను కేటాయించారు. సంగీత విభావరికి ప్రత్యేక నిఘా.. ఈ నెల 24న జరగనున్న తమన్ సంగీత విభావరికి వేల సంఖ్యలో యువత, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున, గ్యాలరీల వద్ద బారికేడ్లను అత్యంత పటిష్టంగా నిర్మించాలని ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి సూచించారు. తోపులాటలు జరగకుండా ఎంట్రీ, ఎగ్జిట్‌ల వద్ద పోలీసు బందోబస్తును పెంచాలన్నారు. అరసవల్లిలో 'స్కానింగ్' నిఘా.. అక్కడి నుంచి అరసవల్లి వెళ్లిన అధికారులు, ఇప్పటికే రూపొందించిన రూట్ మ్యాప్ ఆధారంగా అన్ని సెక్టార్లను కలియతిరిగారు. ప్రత్యేక ప్రవేశ రూ. 100, 300, 500 టికెట్ల క్యూలైన్ల ప్రారంభంలోనే స్కానర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టికెట్ లేని వారు పొరపాటున ఆయా లైన్లలోకి ప్రవేశించి ఇబ్బందులు పడకుండా ముందే కట్టడి చేయాలని నిర్ణయించారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల భక్తులను ఇతర మార్గాలకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. క్యూలైన్ల మధ్య బారికేడ్లు ఎక్కడా ఇబ్బంది లేకుండా, భక్తుల ఒత్తిడికి తట్టుకునేలా పటిష్టంగా ఉండాలని స్పష్టం చేశారు. సామాన్య భక్తుడికి పెద్దపీట వేస్తూ, అరగంటలోనే దర్శనం పూర్తయ్యేలా చేయడమే తమ లక్ష్యమని, అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్, ఆర్ అండ్ బి, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పశుపక్షాదులు జంతువులు స్వేచ్ఛగా జీవించేందుకు సహకరించాలి




**రావికమతం, జనవరి 21, మేజర్‌న్యూస్:** పశుపక్షాదులు జంతువులు స్వేచ్ఛగా జీవించేందుకు మానవాళి సహకరించాలని కొత్తకోట పశు వైద్య కేంద్ర వైద్యాధికారిణి బాలతేజ తెలిపారు బుధవారం మండలంలో మేడివాడ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో ఆమె సమావేశం అయ్యారు. భూమిపై మానవాళి తోపాటు పశుపక్షాదులు జంతువులు స్వేచ్ఛగా జీవించే హక్కు, వనరులు వినియోగించుకొనే హక్కు ఉందన్నారు. విద్యార్థి దశలోనే దీనిపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.

# పత్రికలు సమాజానికి ప్రతిబింబాలు

**– పద్మావతి కళాశాల 'జయహో' ఆవిష్కరణ**



**నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** పత్రికలు సమాజానికి ప్రతిబింబాలని , ఆధునిక సమాజపు పోకడలకు అద్దం పడతాయని సిఐ ఎం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన కళాశాల అంతర్గత పత్రిక ' జయహో ' ను అయన కార్యాలయంలో ఆవిష్కరించారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థుల ఔత్సాహానికి వారి ఆసక్తికి ప్రతీక ఈ పత్రిక అని కొనియాడారు . విద్యార్థుల్లో ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసే ఈ ప్రయత్నం గొప్పదని కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహించే వివిధ కార్యకలాపాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ , ప్రిన్సిపాల్ ముకళ్ళ శ్రీనివాసరావు, జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన జాతీయ అధ్యక్షులుకి నితిన్ నబిన్ హృదయపూర్వక శుభాకాంక్షలు

**– టెక్కలి మండలం అధ్యక్షులు జర్జాన రాంజీ**



**టెక్కలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించారు. హృదయపూర్వక అభినందనలు టెక్కలి బీజేపీ మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ తెలిపారు. మీ సమర్థవంతమైన నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని విశ్వసిస్తూ, మీ నూతన రాజకీయ ప్రయాణం దిగ్విజయంగా ముందుకి సాగాలని ఆకాంక్షిస్తున్నాను. 45 ఏళ్ల వయసులోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన అతి పిన్న వయస్కుడిగా ఆయన గుర్తింపు పొందారు. సామాన్య కార్యకర్త నుండి జాతీయ అధ్యక్షుడి వరకు. నిరంతర కృషికి, నిబద్ధతకు నిదర్శనం నితిన్ నబిన్ ప్రయాణం. మీ నాయకత్వంలో పార్టీకి, దేశానికి మరింత సేవ చేసే శక్తి లభించాలి అని ఆకాంక్షిస్తున్నాం.

# రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి



**మెలియాపుట్టి, జనవరి 21, మేజర్‌న్యూస్:** రైతులు పండించిన పంటలకు ఈ క్రాప్ నమో చేయించాలని ఏవో. ఎస్. దానకర్ణుడు అన్నారు . బుధవారం మెలియాపుట్టి మండలంలోని సిరియాకండి ,నేల గొంతు గ్రామాలలో రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పండించే అపరాలు, మొక్కజొన్న ,వరి, నువ్వులు, పొద్దు తిరుగుడు పువ్వులు, తదితర పంటలు యాజమాన్య పద్ధతులలో సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. పంటల్లో చీడపురుగు నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి పంటల పండిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలి





**నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బుధవారం పనికి నిర్వహించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం, నాణ్యమైన ఆహార పదార్థాలను, రుచి సుచి శుభ్రతతో అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యానికి పరోక్షంగా వంట నిర్వాహకులు దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో అమలవుతున్న 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళిక అమలు తీరు, పురోగతి, ఉపాధ్యాయులు విద్యార్థుల నుండి తెలుసుకున్నారు. అక్షర దోషాలు లేకుండా పరీక్షలు రాసేందుకు విద్యార్థులు ప్రయత్నం చేయాలని, ప్రతిరోజు మోడల్ పేపర్లను రాయడం వల్ల పరీక్ష నిర్వహణ తీరు, రాసే అవగాహన పెరుగుతాయని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సలహాలు సూచనలు పాటించాలని, పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించేందుకు అహర్నిశలు శ్రమించాలని ఎంఈఓ అన్నారు. ఉపాధ్యాయులు కింజరాపు లక్ష్మణరావు, కేశవరావు సిఆర?ంటిలు పెద్దవాడు, గిరి పాల్గొన్నారు.

# పాత్రికేయులు నిత్య సేవకులు

**– ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఆత్మీయ సత్కారం – డిసిసి అధ్యక్షుడు సనపల**



**ఆమదాలవలస, జనవరి 21, మేజర్‌న్యూస్:** మారుమూలన ఉన్న సమస్యలను వెలికి తీసి వాటిని బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసి వాటిని పరిష్కరించడంలో పాత్రికేయులు నిత్య సేవకులు వలె పని చేస్తూ ఉంటారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సనపల అన్నాజీ రావు అన్నారు. ఇటీవల నూతనంగా ఎంపికైన ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గురుగుబెల్లి రమణారావు ఉపాధ్యక్షులు తాండ్ర అప్పలనాయుడు కార్యదర్శి అన్నెపు మోహనరావు కోశాధికారి లక్కోజు దుర్గారావు సహాయ కార్యదర్శి పేడాడ వాసుదేవరావు తో పాటు గౌరవ అధ్యక్షులు గురుగుబెల్లి ప్రసాదరావును బుధవారం కొర్లకోట గ్రామం ఆయన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగిన ఫలితం లేకపోయినా నిత్యం ప్రజా సమస్యలు వెలుగు తీసి పరిష్కరించేందుకు సారదులుగా పనిచేస్తారని కొనియాడారు. అందరి సమస్యలను పరిష్కారంలో చొరవ చూపుతారని అయినప్పటికీ వారి కష్టానికి ఫలితం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు రోడ్డు ప్రమాదాలు రాజకీయ సభలు ప్రజా సమస్యలు ఇలా అన్ని వార్తలను పాఠకులకు త్వరగా చేరవేసేందుకు పాత్రికేయులు చేస్తున్న కృషి మరువరాదని చెప్పారు. పాత్రికేయులంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. ప్రభుత్వాలు, చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రాజకీయ పార్టీ కార్యక్రమాలు ప్రజల మధ్యకు తీసుకు వెళ్ళేది పాత్రికేయలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఆత్మీయ సత్కారం చేయడం తనకి ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకుడు బొడ్డేపల్లి గోవింద గోపాల్ సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి దాలయ్య బూర్జ మండల పార్టీ అధ్యక్షుడు జి.అప్పారావు న్యాయవాది లఖినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### : మంత్రి అచ్చెన్నాయుడు - నందిగాం మండలంలో రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే ధ్యేయం.. గొట్టా బ్యారేజీ నుంచి పైపులైన్ పనులు



**నందిగాం/టెక్కలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం టెక్కలి నియోజకవర్గంలోని నందిగాం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి, సుమారు రూ.1.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.600 కోట్లతో బృహత్తర పథకాన్ని అమలు చేస్తున్నామని, దీనికి తొలి విడతగా రూ.100 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గొట్టా బ్యారేజీ నుంచి ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చిన తర్వాతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నందిగాం మండలంలోని కణితి ఉరు గ్రామం నుంచి కృష్ణరాయపురం మీదుగా హరిదాసుపురం వరకు రూ.1 కోటి 37 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే స్వామిపేట గ్రామం వరకు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు.అదేవిధంగా ఎస్సీ కాలనీలో రూ.12.50 లక్షలతో నిర్మించిన సీసీ రహదారి, నందిగాం గ్రామంలో శివాలయం వరకు రూ.12.50 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని కూడా మంత్రి ప్రారంభించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల హామీ ప్రకారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడినప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజల తరపున, తన తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందుకోసం మొత్తం రూ.600 కోట్ల వ్యయంతో తాగునీటి సరఫరా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకానికి తొలి విడతగా ఇప్పటికే రూ.100 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం అనే మాటే కనిపించలేదని మంత్రి విమర్శించారు. అన్ని శాఖల్లో అప్పులు, కేసులు తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఆయన అన్నారు. రైతులకు 50 శాతం రాయితీపై పశుదాణా పంపిణీ: రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై పశుదాణా పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పశుపోషక రైతులపై ఆర్థిక భారం తగ్గించి పశుపోషణను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఎవరెస్ట్ శిఖరం అధిరోహణ శిక్షణకు మేడివాడ దివ్యాంగ విద్యార్థి ఎంపిక



**రావికమతం, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఎవరెస్టు శిఖరం అధిరోహణకు మండలంలో మేడివాడ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థి కొట్యాడ రాము ఎంపికయ్యారని ప్రత్యేక ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మి నాయుడు బుధవారం తెలిపారు. అనకాపల్లిలో మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి దివ్యాంగ విద్యార్థుల అడ్వెంచర్స్ స్పోర్ట్స్ మీట్ లో రాము ఉత్తమ ప్రతిభ కనబరిచారని చెప్పారు. దీంతో ఈనెల 22 నుంచి వచ్చే నెల 23 వరకు కడప జిల్లా గండికోటలో నిర్వహించనున్న ఎవరెస్ట్ శిఖర అధిరోహణ శిక్షణకు రామును స్పోర్ట్స్ మీట్ నిర్వాహకులు ఎంపిక చేశారని తెలిపారు. రాము ప్రస్తుతం కొత్తకోట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారని చెప్పారు.

## జగనన్నను కలిసిన సాయికిరణ్ అన్న

### - పార్టీ ఆదేశాలు శతశాతం అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా - వైసీపీ ఐ.టి వింగ్ జిల్లా అధ్యక్షులు సాయి కిరణ్



**అనకాపల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** అంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐ.టి వింగ్ అధ్యక్షులు, డిజిటలైజేషన్ ఇంచార్జ్ పల్లేల సాయి కిరణ్ తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వార్డు, గ్రామ కమిటీల నిర్మాణం పూర్తి చేసి వివరాలను సమగ్రంగా డిజిటలైజేషన్ చెయ్యాలని సూచించారు. డిజిటలైజేషన్ పూర్తి అయ్యిన తరువాత ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు అందజేయాలనీ అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, పార్టీ నిర్మాణం కోసం పని చేయాలని వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారని, ఆయన ఆదేశాలను శతశాతం అమలు చేస్తామని ఈ సందర్భంగా పల్లే సాయి కిరణ్ తెలిపారు.

## వడ్డాది కొత్తూరు కాలనీలో వరుసగా దొంగతనాలు



**బుచ్చయ్యపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ వడ్డాది కొత్తూరు కాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లల్లోకి చొరబడి విలువైన వస్తువులను అపహరించకపోతున్నారు. మంగళవారం వ్రి రామనాయుడు ఇంట్లో చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. వీరు గత శనివారం తమ ఇంటికి తాళం వేసి విజయనగరం జిల్లాలోని తమ కుమార్తె ఇంటికి తీర్థం నిమిత్తం వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఇంట్లో చెల్లాచెదురుగా పడి బీరువా తెరిచి ఉంది. బీరువాలో దాచిన పావుతులం బంగారం, మరియు రూ. 18200లు నగదు అపహరించుకుపోయారని బాధితులు తెలిపారు. గత వారం రోజుల క్రితం ఇదే కొత్తూరులో వ్రి ఎర్రినాయుడి ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్లు స్థానికులు తెలిపారు. వరుస దొంగతనాలతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రజావాణిలో 48 దరఖాస్తులు జనవాణి కార్యక్రమం




**అచ్చుతాపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం దళపతి, ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 48 అధికారులు స్వీకరించారు. ఎంపీడీవో కొండలరావు ఈ దరఖాస్తు స్వీకరించి సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## వడ్డాది పి.ఎ.సి.ఎస్ లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**బుచ్చయ్యపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలం లో వడ్డాది గ్రామం లో కో ఆపరేటివ్ సొసైటీ వద్ద జిల్లా అందత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్య తో, వడ్డాది కో ఆపరేటివ్ సొసైటీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్. దొండ నరేష్ గారి ఆధ్యర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దని అన్నారు. పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు దొండా నరేశ్ తో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కంటి వైద్యులు రోగులను తనిఖీ చేసి మందులు అందజేసారు. కంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేసేందుకు ఏర్పాటు చేశామని కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ శిబిరం లో 111 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 45 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. మరియు కంటి నరాలు చికిత్స కోసం 1, కంటి పై పొర చికిత్స కోసం 3,కంటి నీటి కాసుల చికిత్స కోసం 1,కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు రెఫెర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ చైర్మెన్ దొండా నరేష్, పి.ఎ.సి.ఎస్ సెక్రటరీ నిరుకొండ శాంతి మరియు పి.ఎ.సి.ఎస్ సభ్యులు,శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ చందన, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం.అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ లత మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు



**నందిగాం, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని కనితి మూరం ఉంద్రాయివలస హర్ష వాడ గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను బుధవారం నిర్వహించారు. మూగజీవులకు వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మన్మధరావు ,పద్మ పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరంలో ఉచిత వైద్య సేవలు



**కోటబొమ్మాళి, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా మండలములోని కిష్టుపురం, చవితిపేట, దుప్పలపాడు గ్రామాలలో పశు వైద్యాధికారులు డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్, డాక్టర్ ఎమ్.ప్రజ్ఞ చైతన్యలు నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి 31 వరకు, 13 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. మొత్తంగా మండలములో సుమారు 38 పశువులకు సాధారణ చికిత్సలు, 23 పశువులకు గర్భకోశ చికిత్సలు, 18 చూడి పరీక్షలు, 1450 గొర్రెలకు మశూచి వ్యాధి నివారణా టీకాలు, 104 పశు వులకు నట్టల నివారణ మందులు ఇవ్వబడ్డాయి. జ్వరము, జీర్ణ సమస్యలు, గాయాలు వంటి వాటికి చికిత్స చేస్తారు.పరాన్నజీవుల నియంత్రణకు డి వార్మింగ్, అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్, గర్భకోశ చికిత్సలు, పాల ఉత్పత్తి ,పోషణపై వైద్యుల సలహాలు, పశువుల సంరక్షణ, పోషకాహారం పై అవగాహన కల్పించనున్నారు. పశువుల అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు పశుభీమా పథకం ద్వారా ఆవులు ,గేదెలు ,గొర్రెలు, మేకలు పందులకు భీమా ప్రీమియం లో 85% రాయితీని ప్రభుత్వం భరిస్తుంది. రైతులు కేవలం 15% చెల్లిస్తే సరిపోతుంది. ఒక రైతుకు గరిష్టంగా 10 ఆవులు లేదా గేదెలు , 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందులకు భీమా పొందడానికి అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల పశుసంవర్ధక సహాయకులు బాలమ్మ , సురేష్, భాస్కరరావులు, ప్రజా ప్రతినిధులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యకు మాది భరోసా...

**- ఉపాధ్యాయుల ఇంటింట ప్రచారం**





నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు అడ్మిషన్ బాట పట్టారు. శ్రీ పంచమి సందర్భంగా , శుక్రవారం నాడు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమ నిర్వహించబడుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ,పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఇంటింటా విజ్ఞప్తి చేశారు. 3 సంవత్సరాలు నిండిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో 1నుండి 8 తరగతిలో విద్యార్థులను పాఠశాలలో చేర్పగలరని అడ్మిషన్ కాంపెయిన్ కూడా నిర్వహించారు. గ్రామంలోని పెద్దలను విద్యార్థుల తల్లిదండ్రులను ప్రతి ఒక్కరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం నాణ్యమైన విద్యను అందిస్తామని, ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనము, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమపై భరోసాతో పాఠశాలలో చేర్పించాలని ఇంటింటా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె వి రమణయ్య, ఉపాధ్యాయులు పి అప్పలనాయుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హజారా భాను బేగం, కె ప్రభావతి, డి కల్పన, పి. త్రినాధ రావు, వి ప్రసాద్ దూకులపాడు గ్రామ సర్పంచ్ అల్లు అసిరి నాయుడు , విద్యా కమిటీ చైర్మన్ వెలమల చిన్నారావు గ్రామ సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతర కృషి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులి**



**కోటబొమ్మాళి, జనవరి 21, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, మంత్రి సావధానంగా విని సానుకూలంగా స్పందించారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. "ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో రిష్కరించడమే మా లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం

**- రాష్ట్ర రహదారుల అభివృద్ధి చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్యుతాపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజవర్గంలో అచ్యుతాపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మన యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎలమంచిలి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని, వచ్చే నెల మొదటి నుండి తెలుగుదేశం పార్టీని ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా ఎలమంచి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని, నియోజవర్గంలో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు గెలుపు దిశగా ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాజాన రమేష్ కుమార్ గారు, రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ధూళి రంగనాయకులు గారు,మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లె శివన్నారాయణ మూర్తి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

**- 2,650 మంది పోలీసులతో ప్రత్యేక భద్రత**



**అరసవెల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** సర్వదర్శనం, విఐపి, వీవీఐపి, డోనర్స్ లకు వేరువేరు మార్గాల ద్వారా దర్శనం ఏర్పాట్లు సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా కమాండ్ కంట్రోల్ ప్రత్యేక పర్యవేక్షణ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి 10 ఉచిత బస్సులు అరసవిల్లి వరకు ఏర్పాటు మిల్లి జంక్షన్ నుండి అరసవల్లికి 8 ప్రోటోకాల్ వాహనాలు ఏర్పాటు చిన్నపిల్లలకు మిల్క్ అందజేయుట వృద్ధులకు, చిన్నపిల్లలకు ప్రత్యేక దర్శన సదుపాయం అంబులెన్సులు, వైద్యులు, మెడికల్ సదుపాయం ఏర్పాటు రెండు లక్షల ఉచిత లడ్డూలు పంపిణీ చేయుటకు ప్రణాళిక విద్యుత్ కాంతులతో సుందర అలంకరణ గ్రామీణ క్రీడలు, సూర్య నమస్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత సెలబ్రిటీస్, సైన్స్ ఎగ్జిబిషన్, డ్వాక్రా బజార్, పౌరాణిక నాటకాలు, శోభాయాత్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని నగర రహదారులు విస్తరణ అభివృద్ధి కొరకు చర్యలు తీసుకుంటున్నామని ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించండి ప్రజలందరి సమిష్టి బాధ్యతగా ఉత్సవాల్లో పాల్గొందాం వాస్తవాలు తెలుసుకోకుండా అవగాహన లేని వ్యాఖ్యలు చేయడం సరికాదు ప్రింట్, ఎలక్ట్రానిక్, ఇన్ఫ్లుయెన్సర్స్, సోషల్ మీడియా స్వచ్ఛందంగా ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించండి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అరసవెల్లి రథసప్తమి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు అరసవల్లిలో సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉత్సవాలను ప్రశాంతంగా , సజావుగా భక్తులకు దర్శనం కల్పించే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 2650 మంది పోలీస్ సిబ్బందితో రక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలను ఉపయోగించి కంట్రోల్ రూమ్ ద్వారా నిగా ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు 2 లక్షల లడ్డూలు ఉచితంగా అందించేందుకు, విద్యుత్ అలంకరణ, లేజర్ షో, కాంప్లెక్స్ నుండి అరసవల్లి వరకు 10 ఉచిత బస్సులు, 8 ప్రోటోకాల్ వాహనాలు, శ్రీఘంగా పూజ మార్గాల ద్వారా సాధారణ భక్తులకు దర్శనం కల్పించేందుకు చర్యలు, వైద్య సదుపాయం వైద్యులు, అంబులెన్సులు ఏర్పాటు, భక్తులకు వాటర్ బాటిల్స్ సప్లై చేసేందుకు వాటర్ బాటిల్స్ సిద్ధంగా ఉంచమని, చిన్నపిల్లలకు మిల్క్ సప్లై, గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెలబ్రిటీస్ సింగర్స్, డ్వాక్రా బజార్, హెలికాప్టర్ రైడ్, హాట్ ఎయిర్ బెలూన్, శోభాయాత్ర, సామూహిక సూర్య నమస్కారాలు, వంటి ఎన్నో ఉత్సవ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ప్రజలందరూ ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ఇన్ఫ్లుయెన్సర్స్ ఉత్సవాలను ప్రజలకు తెలియజేసేందుకు సహకరించాలని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం, సహకారాలతో పాటు ప్రజలు, వివిధ సంస్థల ప్రతినిధులు స్వచ్ఛందంగా సహాయ సహకారాలతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయని భక్తులు, ప్రజలు సజావుగా ఉత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఉత్సవాలపై అసత్య అవాస్తవాలు చేయడం సరికాదని, వాస్తవాలు తెలుసుకొని ఉత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, ఆలయ ఈవో, ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్, డీఎస్పీ, ఆర్డీఓ లతో కలిసి ఎమ్మెల్యే శంకర్ ఆలయ పరిసరాలను, ఇంద్ర పుష్కరిణి, అరసవిల్లి ప్రధాన మార్గాలను స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించి అవసరమైన సలహాలు సూచనలను అందించి, పగడ్బందీగా, సజావుగా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేశారు. ప్రజలందరూ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీవితం లో స్థిరపడడమే జనసేన లక్ష్యం

– జనసేన నేత సుడా చైర్మన్ కోరికనా రవికుమార్

– సమావేశానికి హాజరైన తెలుగుదేశం కార్యకర్తలు



**కొత్తూరు, జనవరి 21, మేజర్‌న్యూస్:** జీవితంలో ప్రతి జనసేన కార్యకర్త జీవితంలో స్థిరపడిన తర్వాతే జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పని చేస్తున్నారని జనసేన నేత సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ అన్నారు. పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు నాయకులు కార్యకర్తల కోరికాన ముఖాముఖి కార్యక్రమం లో ఈ విధంగా అన్నారు. ఈ ముఖా ముఖిలో పలువురు కార్యకర్తలు మండలంలో గల సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. కార్యకర్తల సమస్యలు కోరికాన సానుకూలంగా విని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హడ్డుబంగి –పాలకొండ ఆర్ అండ్ బి రహదారి నుండి సిర్సువాడ కుంటి భద్ర పంచాయితీ రహదారి పనులు ప్రారంభించి సంవత్సరం పూర్తి కావస్తున్న ఇంత వరకు పూర్తి చేయలేదని దీనివలన సిర్సువాడ కుంటి భద్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని కుంటి భద్ర, సిర్సువాడ జనసేన కార్యకర్తలు రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్లగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డెప్యూటీ సియం పవన్ కళ్యాణ్ దృష్టి కి తీసుకొని వెళ్లి పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటామని అన్నారు. గ్రామాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. జనసేన సమావేశానికి పలు గ్రామాలనుండి తెలుగుదేశం కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యంగా కుంటి భద్ర సిర్సువాడ గ్రామాలనుండి దేశం పార్టీ కి చెందిన యువకులు హాజరు కావడం విశేషం. గొట్టిపల్లి సర్పంచ్ ప్రతినిధి నిమ్మక రామకృష్ణ , నివగాం కు చెందిన రిగేటి కన్నయ్య స్వామి, గూనభద్ర లోతుగెడ్డ శివ, బలద ఎంపిటిసి సారిపల్లి ప్రసాదరావు, యల్ తిరుపతి రావు, కటారీ జాన్ హాజరయ్యారు. సమసవేశానికి పెద్ద సంఖ్య లో ద్వితీయ , తృతీయ శ్రేణి కార్యకర్తలు హాజరు కావడం విశేషం. కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం జనసేన నాయకురాలు కోరికాన భవాని మండల పార్టీ అధ్యక్షులు దొంపాక జయరాజ్, ఏ యం సి డైరెక్టర్ అదపాక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభ్యున్నతికి నారీ, సీఆర్పీల



**మెళియాపుట్టి, జనవరి 21, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మహిళా సంఘాల అభ్యున్నతికి గ్రామీణ ప్రాంతాల్లో ఈ నారీ, సీఆర్పీలను గుర్తించి శిక్షణ అందిస్తున్నట్లు వెలుగు ఏపీఎం త్రినాథమ్మ తెలిపారు. బుధవారం మెళియాపుట్టి మండల మహిళా సమాఖ్యలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. సంఘాల సామర్థ్యాల పెంపు, జీవనోపాధి అవకాశాలకు అవసరమైన రుణ సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు. ప్రభుత్వం మహిళాల అభివృద్ధి కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు , వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్వాక్రా గ్రూపులో ఆర్థిక లావాదేవీల అవకతవకలు నిరోధానికి ఈ నారి వ్యవస్థ



**రావికమతం, జనవరి 21, మేజర్‌న్యూస్:** డ్వాక్రా గ్రూపులో ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు నిరోధించడానికి ఫిబ్రవరి నెల నుంచి కొత్తగా ఈనారి, సీఆర్పి వ్యవస్థ పనిచేస్తుందని వెలుగు ఏపిఎం ఈశ్వరరావు తెలిపారు. మండలంలో కొత్తగా ఈ నారి లకు ఎంపికైన 184 మంది, 64 మంది సిఆర్పిలను నియమించమన్నారు . వీరికి బుధవారం నుంచి మూడు రోజుల శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. డ్వాక్రా గ్రూపులకు సంబంధించి రికార్డులు నిర్వహణ, బ్యాంకు లింకేజీ , మన డబ్బులు మన లెక్కలు యాప్ నిర్వాహణ పై ఈ నారి లు, సిఆర్పిలు డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు.

## ఇంటి భోజనాన్ని తలపించే విధంగా మధ్యాహ్న భోజనం పథకం ఉండాలి

– ఎంపీపీ కాసులమ్మ



**చోడవరం (రావికమతం), జనవరి 21, మేజర్‌న్యూస్:** మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం పంపిణీ చేయాలని చోడవరం ఎంపీపీ కాసులమ్మ భోజన పథకం నిర్వాహకులకు సూచించారు. ఎంపీడీవో సీతారామస్వామి, ఎంపిటిసి రమాదేవి లు చోడవరం గర్ల్స్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం అమలను తనిఖీ చేశారు . ఇంటిని తలపించే విధంగా రుచికరమైన భోజనం తయారు చేసి ప్రేమగా విద్యార్థులకు వడ్డించాలని తెలిపారు . విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించడం, మెనూ అమలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కేజీహెచ్ లో వైద్యం పొందుతున్న పలువురిని పరామర్శించిన జడ్పిటిసి దొండా రాంబాబు



**బుచ్చయ్యపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కె.జి.హెచ్ లో వైద్యం పొందుతున్న పలువురిని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బుచ్చయ్యపేట మండల జడ్పిటిసి దొండా రాంబాబు బుధవారం పరామర్శించారు. అనారోగ్యంతో వైద్యం పొందుతున్న అయితంపూడి గ్రామ వార్డ్ మెంబర్ ముచ్చకర్ల భూష ను వైసిపి గ్రామ యూత్ అధ్యక్షులు శివ మరియు అదే గ్రామానికి చెందిన పలువురు నాయకులు తో కలిసి పరామర్శించారు. అలాగే పోలేపల్లి గ్రామానికి చెందిన పల్లె పల్లి నాయుడు, పెద్దాడ బాబ్జి గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వీరిని పోలేపల్లి గ్రామ వైసిపి అధ్యక్షులు సీతా రమేష్ తో కలిసి పరామర్శించారు. వీరి గురించి అనంతరం కేజీహెచ్ వైద్య అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# వడ్డాది వెంకన్న ఆలయంలో కొబ్బరి చిప్పలకి వేలం



**బుచ్చయ్యపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది గిరిజాంబ గిరిపై కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరి చిప్పలు, తలనీలాలు సేకరణకు వేలం ఖరారు చేశారు. ఈ.ఓ టీ.ఎన్.ఎస్ శర్మ, సూపర్వైజర్ ఎస్వి సత్యనారాయణమూర్తి ఆలయ ప్రాంగణంలో బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహించారు.వచ్చే ఫిబ్రవరి 26 నుండి మార్చి 4 వరకు జరిగే ఉత్సవాలలో కొబ్బరి చిప్పలు సేకరణకు రూ.390000కి, తలనీలాలకు రూ.23800లు వేలం ఖరారైనట్లు ఈవో తెలిపారు.గత ఏడాది కంటే రూ.1800లు ఆదాయం పెరిగినట్లు పేర్కొన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన నువ్వులు దిగుబడి




**అచ్యుతాపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** నువ్వుల దిగుబడిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బిసిటి కెవికె శాస్త్రవేత్త శైలజ కుర్ర కోరారు, మండలంలో హరిపురం బీసీటీ కెవికెలో మంగళవారం రబీ నువ్వుల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ సీడ్స్ (ఎన్.ఎం.ఈ.ఓ ఆయిల్ సీడ్స్) పథకంలో భాగంగా నూనె గింజల పంటల సాగులో దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. నూనె గింజల సాగులో సింగిల్ సూపర్ ఫా స్పేట్ రూపంలో భాస్వరాన్ని ఎకరాకు 50 కిలోలు ఆఖరి దుక్కులో వేసుకోవాలని భూసార శాస్త్రవేత్త బుర్ల. శ్రీహరి రావు చెప్పారు, ఇలా చేయడం వలన నూనె శాతాన్ని పెంచవచ్చని చెప్పారు, విత్తిన 48 గంటలలోపు ఎకరాకు లీటరు పెండి మిథాలిన్ కలుపు మందును పిచికారి చేయడం ద్వారా కలుపును నివారించవచ్చని సూచించారు, కనీసం రెండుసార్లు తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా దిగుబడిని రెట్టింపు చేసుకునే అవకాశం ఉందన్నారు, తెగుళ్ళ నియంత్రణకు ట్రైకోడెర్మా వా డే విధానాన్ని చీడపీడల నియంత్రణ గురించి సేద్య శాస్త్రవేత్త డా. వాన ప్రసాదరావు వివరించారు. ఈ శిక్షణలో వ్యవసాయ యాంత్రీకరణ శాస్త్రవేత్త శ్రీ కాంతా గౌడ మరియు కసింకోట, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల రైతులు 80 మంది విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# శక్తి యాప్ అవగాహన కార్యక్రమం...





**శ్రీకాకుళం, జనవరి 21, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శక్తి టీం 1 ఇంచార్జ్, ఏఎస అరుణ కుమారి ఆధ్వర్యంలో శక్తి యాప్ ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు చరవాణి వల్ల కలిగే నష్టాలను తెలియజేసి చరవాణికి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, బాలికా సంరక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. అపరిచితుల నుండి వచ్చే సందేశాలకు స్పందించవద్దని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీకాకుళం శక్తి టీం3 ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజి, ఆమదాలవలస పట్టణంలో మహిళలకు, ప్రజలకు శక్తి యాప్ ఏ విధంగా ఉపయోగపడుతుంది దాన్ని డౌన్లోడ్ చేసుకోవడం గురించి వివరించారు. మహిళా రక్షణకు ప్రభుత్వం రూపొందించిన చట్టాల గురించి తెలియజేస్తూ, ఆపద సమయంలో శక్తి యాప్ను ఉపయోగించాలని, ప్రతి మహిళా చరవాణిలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళల చే శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు. యాప్ లోని హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి వివరించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను, డ్రగ్స్ మహమ్మారి నుండి యూత్ ను కాపాడుకోవటం గురించి వివరించి యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆముదాలవలస విజిలెన్స్ మానిటరింగ్ నెంబర్ ధనుజయరావు, మహిళలు పాల్గొన్నారు.

# చెత్త పోదు... త్రాగునీరు రాదు...





**నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఇందిరానగర్, గాంధీనగర్, హట్కో కాలనీ, శివనగర్ ప్రాంతాల్లో గత మూడు రోజుల నుండి త్రాగునీటి సరఫరా ఆగిపోయింది. ప్రజలు త్రాగునీటి కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ సంపు నుండి ఓవర్ హెడ్ ట్యాంకు కు నీరు తోడే మోటర్ పాడవడం వల్ల మూడు రోజులుగా సరఫరా నిలిచిపోయినట్లు సమాచారం. అధికారికంగా గ్రామపంచాయతీ అధికారులు ఎటువంటి ప్రకటన చేయడం లేదు. త్రాగునీరు సరఫరా జరగపోవడానికి కారణం, ఎన్ని రోజుల్లో సరఫరా పునరుద్ధరిస్తామో అన్న విషయం గ్రామపంచాయతీ ప్రజలకు తెలియజేయాలి. ప్రధాన అవసరమైన త్రాగునీటి సరఫరాల కూడా గ్రామపంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టినట్టు వ్యవహరించడంతో త్రాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. రానున్న వేసవిలో త్రాగు నీటి సరఫరా ఏ స్థితిలో ఉంటుందో పంచాయతీ ప్రజలు ఊహిస్తున్నారు. నరసన్నపేట మేజర్ పంచాయతీకి ప్రజల నుండి ప్రభుత్వం నుండి అధిక ఆదాయం వస్తున్నప్పటికీ పారిశుధ్య నిర్వహణ త్రాగునీటి సరఫరా అంతంత మాత్రమే కొనసాగుతుంది. త్రాగేందుకు గుక్కడు నీళ్లు ఇవ్వడానికి గ్రామపంచాయతీ సరైన చర్యలు చేపట్టడం లేదు. గాంధీనగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ లోపం కూడా కొనసాగుతుంది. ఇంటింటా రోజువారి సేకరించవలసిన చెత్త, వ్యర్థ పదార్థాలు వారంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సహకరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. పన్నుల రూపంలో ప్రజల నుండి ఆదాయాలను వసూలు చేస్తూ పారిశుధ్యం త్రాగునీరు సరఫరా లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించాలని, పారిశుధ్య నిర్వహణ సరిగ్గా చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి



**నందిగాం, జనవరి 21, మేజర్‌న్యూస్:** రైతన్నలు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి పి శ్రీకాంత్ వర్మ అన్నారు .నందిగామ మండలం నర్సిపురం పంచాయతీ కోమటూరు లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు .వరి పంటలో యాజమాన్య పద్ధతులను అవలంబించాలని సూచించారు పలువురు రైతులకు పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న రైతులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఎరువులు ధరలు నియంత్రణలో లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు



రణస్థలం, జనవరి 22, మేజర్‌న్యూస్: రణస్థలం మండలం లో జె ఆర్ పురం పంచాయతీలో డిజి ఎమ్ ఆనందరావు ఎరువులు దుకాణంని మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ భాస్కర్ ఎరువులు నిల్వలు తనిఖీ చేశారు. క్వాలిటీ కంట్రోల్లో భాగంగా ఎరువులు సాంపిల్స్ తీశారు. రైతులుకి ఎంఆర్పి ధరకి ఇవ్వాల్సిందిగా,ఎటువంటి లింక్లు పెట్టకుండా యూరియాని మాత్రమే రైతులుకి ఇవ్వాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఎరువులు రిజిస్టర్ ని అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ధరల పట్టికను షాప్ ముందు ఉంచి రోజూ అప్డేట్ చేయాల్సింది గా ఆదేశించారు.యూరియా, డిఎపి, పోటాష్ ఎరువులు ధరలు నియంత్రణలో లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ భాస్కర్ ఎ ఇ ఓ పాల్గొన్నారు.

# మంత్రిపాలెం లో పశువైద్య శిబిరం



**పరవాడ, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో గల మంత్రిపాలెం గ్రామంలో బుధవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ,లంకెలపాలెం పశు వైద్యాధికారి డా అనూష మట్టే నిర్వహించారు. ఈ సందర్భంగా 80 పశు వులకు వైద్య సేవలు అందించారు. ఎదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు, చూడి తనిఖీలు నిర్వహించారు. 35 పెయ్యలకు నట్టల నివారణ మందులు పట్టారు, 40 పాడి పశువులు నట్టల నివారణ మందులు అందించారు. పశువులు ఎదకు రావడానికి మందులు, కోళ్లకు మందులు అందించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది కళ్యాణి, పశు వైద్య సహాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్, గోపాలమిత్ర నాయుడు పాల్గొన్నారు.

# ఈనెల 23న పాతపట్నం షిరిడీ సాయిబాబా ఆలయంలో

## - సామూహిక అక్షరాభ్యాసాలు



**పాతపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్:** పాతపట్నంలోని షిరిడీగిరి వద్ద వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిరంలో ఈనెల 23వ తేదీన (శుక్రవారం) శ్రీపంచమి పురస్కరించుకొని సామూహిక అక్షర స్వీకారం మరియు సరస్వతీ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు టి.తారకేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు విఘ్నేశ్వర పూజతో కార్యక్రమం ప్రారంభమై అనంతరం జ్ఞానప్రదాయిని అయిన సరస్వతీ దేవికి విశేష పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ యం.వి. కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో చిన్నారులకు శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం చేస్తామని తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనదలచిన తల్లిదండ్రులు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.పూజ సామగ్రికి సంబంధించిన వివరాలు ఆలయం వద్ద సంప్రదించి తెలుసుకోవచ్చని సూచించారు.భక్తులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని కోరారు.

# దావోస్ ప్రపంచ వేదికపై అనకాపల్లి ఎం.పీ

## - రాష్ట్రాల అభివృద్ధి నమూనాలను పరిశీలించిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 21, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆర్థిక వేదిక దావస్లో భారతదేశ అభివృద్ధి దృష్టికోణాన్ని అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకంగా చాటిచెప్పే కార్యక్రమాల్లో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ పావిలియన్ మరియు అసోం పావిలియన్లను సందర్శించిన ఎంపీ ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న అభివృద్ధి నమూనాలు పెట్టుబడులకు అనుకూల విధానాలు పారిశ్రామిక విస్తరణకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ అనుభవాలు ఉత్తరాంధ్ర ప్రాంతం ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో పరిశ్రమలు ఉపాధి అవకాశాలు మౌలిక వసతుల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.అదేవిధంగా ఉత్తరప్రదేశ్ మంత్రి సురేష్ కుమార్ ఖన్నా మరియు అసోం ముఖ్యమంత్రి హిమంతా బిస్వా శర్మ తో జరిగిన సమావేశాల్లో రాష్ట్రాల అభివృద్ధి నమూనాలు పెట్టుబడి ఆకర్షణ రాష్ట్రాల మధ్య సమన్వయం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.దావోస్ పర్యటనలో మంత్రి నారా లోకేష్ చేపట్టిన భేటీలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశాయి అని అదేవిధంగా విశాఖను టెక్నాలజీ డెవలప్?మెంట్ హబ్?గా తీర్చిదిద్దాలన్న నారా లోకేష్ ఆలోచన ప్రశంసనీయం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మంగమారిపేట గ్రామంలో మత్స్యకార మహిళల సాధికారతకు శ్రీకారం

### విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ చేతుల మీదగా సివిడ్ సాగు ప్రారంభం



**భీమిలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో, సివిస్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు మత్స్యశాఖ ఆధ్వర్యంలో, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (CMFRI) సాంకేతిక సహకారంతో మంగమారిపేట గ్రామంలో సివిడ్ సాగు కార్యక్రమాన్ని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ గారి చేతుల మీదగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ భరత్ గారు మత్స్యకార మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, సివిడ్ సాగు తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం అందించే మంచి అవకాశమని తెలిపారు. మత్స్యకార కుటుంబాల సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ALEAP వైస్ చైర్?పర్సన్ శ్రీమతి స్వరూపారాణి గారు, గత 32 సంవత్సరాలుగా మహిళల ఆర్థిక సాధికారత కోసం ALEAP చేస్తున్న కృషిని వివరించారు. మత్స్యకార మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు చిన్న వ్యాపారాల నుంచి పెద్ద వ్యాపారాల దాకా ఎలా ఎదగవచ్చో మార్గనిర్దేశం చేశారు. LIFE చారిటబుల్ ట్రస్ట్ సీఈవో శ్రీ సాంబశివరావు గారు మాట్లాడుతూ, సివిడ్ సాగుకు అవసరమైన నిధుల సమీకరణతో పాటు భవిష్యత్తులో మత్స్యకార మహిళల ఆదాయం పెరిగేలా కొత్త అవకాశాలను అన్వేషిస్తూ అన్ని విధాలా అండగా నిలుస్తామని తెలిపారు. సివిస్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే. ప్రశాంత్ కుమార్ గారు మాట్లాడుతూ, సివిడ్?కు సంబంధించిన వివిధ ఉత్పత్తులపై హైదరాబాద్?లోని తమ ప్రయోగశాలలో గత మూడు సంవత్సరాలుగా పరిశోధనలు కొనసాగుతున్నాయని తెలిపారు. సివిడ్ సాగుతో పాటు సివిడ్ ఆధారిత ఉత్పత్తులకు దేశీయంగా, అంతర్జాతీయంగా మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని వివరించారు. CMFRI శాస్త్రవేత్త డాక్టర్ శేఖర్ మేఘరాజ్ గారు మాట్లాడుతూ, వారు అభివృద్ధి చేసిన సివిడ్ సాగు విధానం మన తీర ప్రాంత పరిస్థితులకు పూర్తిగా అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మణరావు సివిడ్ పైలట్ ప్రాజెక్టు వివరాలను తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో ఈ సాగును మరింత విస్తృతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రస్తుతం సివిడ్ సాగు చేస్తున్న శ్రీ అయోధ్య రామ గ్రూప్ ప్రెసిడెంట్ శ్రీమతి పరదేశమ్మ గారు మరియు సభ్యులు, మత్స్యకార మహిళలు, ఎఫ్‌డీఓ శ్రీ ఈశ్వర్ రాజు, సాగర్ మిత్ర పావని, శ్రీమతి బాల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలాంధ్ర సాధు పరిషత్ మహాసభలను విజయవంతం చేయాలి



**పద్మనాభం, జనవరి 21, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ చర్నానంద నందగిరి స్వామి,ఆచార్య పరమాత్మ నందగిరి స్వామి. స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, టిడిపి మండల యువత అధ్యక్షులు కాళ్ళ వెంకట సత్యనారాయణ విజయవంతం చేయాలని అన్నారు. అఖిలాంధ్ర సాధు పరిషత్ 60వ మహాసభలను పద్మనాభం మండలంలో మద్ది పంచాయతీ పరిధిలో గల అనంతవరం రోడ్డుకు అనుకొని ఉన్న ఎంవీవీ బిల్డర్స్ లేఅవుట్లో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. జనవరి 23,24, 25 తేదీల్లో ఈ మహాసభలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. జనవరి 23న ఉదయం ప్రథమ మహాసభ, మధ్యాహ్నం ద్వితీయ మహాసభ, జనవరి 24న తృతీయ మహాసభ, చతుర్థి మహాసభ, జనవరి 25న పంచమి మహాసభ, షష్టిమి మహాసభ నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ మహాసభలను అఖిలాంధ్ర సాధుపరిషత్తు అధ్యక్షులు ఆచార్య పరమాత్మ నందగిరి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలియజేశారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్

- చినముసిడివాడ జంక్షన్ లో అవగాహన
- కార్యక్రమం నిర్వహించిన పెందుర్తి పోలీసులు



**పెందుర్తి, జనవరి 21, మేజర్‌న్యూస్:** యువతను మత్తు పదార్థాల ముప్పు నుంచి దూరంగా ఉంచి, భద్రతతో కూడిన భవిష్యత్తు దిశగా నడిపించాలనే లక్ష్యంతో పెందుర్తి పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని చినముసిడివాడ జంక్షన్ వద్ద విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్స్పెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక చర్యలు పెందుర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, పెందుర్తి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి పి. లక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాలలు, కళాశాలలు ముగించుకుని వెళ్లే సమయంలో విద్యార్థులతో నేరుగా మమేకమై పోలీసులు మాట్లాడారు. మత్తు పదార్థాలపై స్పష్టమైన హెచ్చరిక చైతన్య కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో మాట్లాడిన పోలీసులు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. మత్తు అలవాట్లు భవిష్యత్తును ఎలా నాశనం చేస్తాయో, చదువు--జీవిత లక్ష్యాలపై ఎలా ప్రతికూల ప్రభావం చూపుతాయో స్పష్టంగా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత-ట్రాఫిక్ నియమాలపై సూచనలు విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాల్సిన విధానం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత వంటి అంశాలపై పోలీసులు సూచనలు చేశారు. క్రమశిక్షణతో ప్రవర్తిస్తూ భద్రతా నియమాలు పాటించాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు--ప్రజల అభినందన పోలీసుల ముందస్తు చర్యలతో విద్యార్థుల్లో చైతన్యం పెరిగిందని భావించిన తల్లిదండ్రులు, చుట్టుపక్కల ప్రాంత ప్రజలు పెందుర్తి పోలీసుల సేవలను అభినందించారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రజా భద్రతకు పోలీసుల నిబద్ధత ప్రజల సంక్షేమం, విద్యార్థుల భద్రత, యువత సన్మార్గంలో నడవాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు పేర్కొన్నారు. సమాజంలో భద్రత, క్రమశిక్షణ పెంపొందించడంలో పోలీసుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైంది.

# పెందుర్తి పోలీసుల అప్రమత్తతతో తప్పిపోయిన చిన్నారి సురక్షితం

### రెండు గంటల్లో ఛేదించి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**పెందుర్తి, జనవరి 21, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీసుల వేగవంతమైన స్పందన, అప్రమత్తత వల్ల తప్పిపోయిన మూడు సంవత్సరాల చిన్నారి సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈ ఘటనతో పెందుర్తి పోలీసుల సేవాభావం మరోసారి ప్రజల ప్రశంసలు పొందింది. గవర జగ్గయ్యపాలెం నివాసి పాకలపాటి వెంకటరాజు తన కుమారుడు జస్వంత్ వర్మ (వయస్సు సుమారు 3 సంవత్సరాలు) మధ్యాహ్నం సుమారు 2.30 గంటల నుంచి ఇంటి వద్ద కనిపించడంలేదని 112 ద్వారా పెందుర్తి పోలీస్ స్టేషన్?కు సమాచారం అందించారు. సదరు చిన్నారికి మాటలు సరిగా రావని తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. ఇన్స్పెక్టర్ ఆదేశాలతో తక్షణ గాలింపు సమాచారం అందగానే పెందుర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ వెంటనే స్పందించి, నరవ సబ్ కంట్రోల్?లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ సన్యాసిరావుకు సమాచారం అందించి, ఆ ప్రాంతంలో వెంటనే గాలింపు చేపట్టాలని ఆదేశించారు. సోషల్ మీడియా, ప్రజల సహకారంతో విస్తృత ప్రచారంహోంగార్డ్ సన్యాసిరావు తక్షణమే అప్రమత్తమై, స్థానిక సోషల్ మీడియా గుంపుల్లో చిన్నారి వివరాలను పంచారు. అదేవిధంగా ఆటో



డ్రైవర్లకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తన వాహనంపై తిరుగుతూ చిన్నారి వివరాలు తెలియజేస్తూ విస్తృతంగా గాలింపు చేపట్టారు. గవర జగ్గయ్యపాలెం శివారులో గుర్తింపుపోలీసుల నిరంతర ప్రయత్నాల ఫలితంగా, తప్పిపోయిన చిన్నారి గవర జగ్గయ్యపాలెం శివారులో సురక్షితంగా గుర్తించబడ్డాడు. వెంటనే అతడిని పోలీసుల సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. రెండు గంటల్లో సుఖాంతంపోలీసులకు సమాచారం అందిన సుమారు రెండు గంటల లోపే చిన్నారిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. చిన్నారి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# విదేశీ ఉద్యోగాల ముసుగులో సైబర్ నేరాలు...

- యువతను కంబోడియాకు తరలిస్తున్న ప్రధాన దళారి అరెస్ట్
- మాయ మాటలతో అమాయకులకు శఠగోపం
- నిందితుడు కు అరదండలు వేసిన సైబర్ క్రైం పోలీసులు

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

తక్కువ చదువు ఉన్నా సరే విదేశాల్లో పెద్ద ఉద్యోగం, లక్షల్లో జీతం, ఏసీ గదుల్లో కంప్యూటర్ పని అంటూ నిరుద్యోగ యువకులను నమ్మించి సైబర్ నేరాలకు పాల్పడేలా కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాలకు తరలిస్తున్న ముఠా పై విశాఖ నగర సైబర్ క్రైం పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈ వ్యవహారంలో నగరానికి చెందిన ప్రధాన దళారి బొంగు మురళిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. రోజురోజుకీ సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, ఇంకా కొందరు నేరగాళ్ల మాయలో పడి మోసపోతున్నారు. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన విశాఖ పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ నేరాల మూలాలను ఛేదించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, విశాఖపట్నం నగరంలోని వన్ టౌన్ ప్రాంతానికి చెందిన బొంగు మురళి, ఒక సంస్థను నడుపుతూ దాని ముసుగులో నిరుద్యోగ యువకులను విదేశాలకు పంపిస్తున్నట్లు గుర్తించారు. కంప్యూటర్ డేటా నమోదు ఉద్యోగం పేరుతో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక యువకుడి వద్ద అరవై వేల రూపాయలు తీసుకొని కంబోడియాకు పంపించారు. అక్కడికి వెళ్లిన తర్వాత భారత్?కు వ్యతిరేకంగా సైబర్ మోసాలు చేయమని బలవంతం చేస్తూ వేధింపులకు గురిచేయడంతో



బాధితుడు సైబర్ నేర విభాగాన్ని ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు బొంగు మురళిని అరెస్ట్ చేశారు. అయితే బెయిల్?పై విడుదలైన అనంతరం కూడా మరో ఇద్దరు యువకులను కంబోడియాకు పంపించడంతో మరో రెండు కేసులు నమోదు చేసి మళ్లీ అరెస్ట్ చేశారు. విచారణలో ముద్దాయిపై ఇప్పటివరకు తొమ్మిది కేసులు నమోదైనట్లు వెలుగులోకి వచ్చింది. వీటిలో నాలుగు మోసాలకు సంబంధించిన కేసులు ఉండగా, ఇతర నేర విభాగాల కింద కూడా కేసులు ఉన్నాయి. ఉద్యోగాల పేరుతో యువకుల నుంచి నగదు రూపంలో లేదా డిజిటల్ చెల్లింపుల ద్వారా డబ్బు వసూలు చేసి, ప్రయాణ ఏర్పాట్లు చేసి విదేశాల్లో ఉన్న దళారులకు అప్పగించేవాడని పోలీసులు తెలిపారు. అక్కడ ఆ యువకులను సైబర్ మోసాలు చేసే సంస్థలకు అమ్మివేస్తున్నట్లు నిర్ధారణైంది. సైబర్ మోసాలకు యువతను తరలించిన ప్రధాన దళారిగా గుర్తించిన బొంగు మురళిని రిమాండ్?కు తరలించారు. అతనిపై దేశం విడిచి పారిపోకుండా ఆంక్షలు విధించడంతో పాటు, కఠిన నిబంధనల చట్టం అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. హెచ్చరికమయన్మార్, కంబోడియా, వియత్నాం, లావోస్ వంటి ఆగ్నేయ దేశాలకు వెళ్లి భారత్?కు వ్యతిరేకంగా సైబర్ మోసాలు చేసే ఉద్యో గాల్లో పాల్గొనవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి నేరాల్లో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విదేశాల్లో భారీ జీతంతో కంప్యూటర్ పని అంటూ ఎవరైనా మభ్యపెడితే నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి జాతీయ సైబర్ నేర ఫిర్యాదు పోర్టల్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.